

15వ పేజీలో...

## రైతన్నలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 12, ఏప్రిల్ 2025 16 పేజీలు




# భద్రాద్రి జిల్లాలో.. బ్లఫ్ మాస్టర్‌లు

**గుప్త నిధులు ఉన్నాయంటూ ఆశ చూపించి మరీ మోసం**

**రైస్ పుల్లింగ్ పేరుతో నిలువు దోపిడీ**

**ప్రజల ఆశలే వారికి అవకాశం**

**రాజులకాలం నాణేలు అంటూ నకిలీ నాణేలతో మోసం**

**నకిలీ పోలీసుల వేషధారణలు**

**పంపకాల్లో తేడా రావడంతో బయటపడ్డ ముఠా గుట్టు**

కొత్తగూడెం, ప్రభాతవార్త : "అమ్మ పలుకు... జగదాంబ పలుకు... జరిగేది చెప్తాం... జరగబోయేది చెప్తాం... ధనలక్ష్మీ కరుణిస్తే.. మీ ఇల్లు పావనం అవుద్ది తల్లే..." అంటూ మనం ఎక్కువగా సినిమాల్లో చూస్తుండే సన్నివేశాలు ఇవి... కానీ ఇక్కడ మాత్రం అచ్చం సినిమాల్లో చూపించినట్లుగానే జనాలను బురిడి కొట్టించి ఇలాంటి డైలాగులను వాడి వారి నుంచి డబ్బులు లాక్కెళ్లి పోతున్నారు. మోసపోయిన వారు వీటిని గురించి పోలీసులకు చెప్పకుండా గప్‌చుప్ అయిపోతు న్నారు. రైస్ పుల్లింగ్ పేరుతో ప్రజల నుంచి లక్షల్లో దోపిడి చేసుకుంటున్నారు. ఇది గతంలో తెరపైకి వచ్చినా కానీ ఇటీవల కాలంలో నిశ్శబ్దంగా... జోరుగానే సాగుతోందని పలు వురు చెప్తున్నారు. డబ్బున్న వారు... ఎక్కువగా నమ్మకాలు కలిగిన వారి గురించి తెలుసు కొని వారి కళ్ల ముందే కనికట్టు చేస్తూ వారిని మోసం చేస్తున్నారు. ఇలాంటి బ్లఫ్ మాస్టర్ల గురించి నమ్మలేని నిజాలను 'వార్త' మీ ముందుకు తీసుకొచ్చింది...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బ్లఫ్ మాస్టర్‌లు ఎక్కువయ్యారు. పాల్వంచ, భద్రాచలంతో పాటు ఉమ్మడి రాష్ట్రాల్లో ఈ ముఠా జోరు ఎక్కువైంది. మనం సినిమాల్లో మాత్రమే చూసే బ్లఫ్ మాస్టర్‌లు ఇప్పుడు జిల్లాలో రైస్ పుల్లింగ్ పేరుతో లక్షల్లో దోచుకుంటున్నారు. గుప్త నిధులు గుర్తించే మిషన్ ఉంటుందని ఆశ చూపించి ప్రజల నమ్మకంపై దెబ్బకొట్టి వారితో లక్షల రూపాయలు పెట్టుబడులు

2 లో..



# మావోలకు ఎదురు దెబ్బ

**వరుస విజయాలను సాధిస్తున్న పోలీసు శాఖ**

**టీజీ ములుగులో 22 మంది మావోల లొంగుబాటు**

**సీజీ నారాయణపూర్‌లో ఆయుధాలతో ఐదుగురు మావోలు లొంగుబాటు**

ప్రభాతవార్త, ప్రతినిధి, భద్రాద్రికొత్తగూడెం : ఇటీవల పోలీసు శాఖకు కేంద్ర, ర్ట్రాష ప్రభుత్వ ప్రోద్భలంతో మావోయిస్టులపై సామధానదండోపాయాలను ఉపయోగించి వరుస విజయాలు ఎదురవుతున్నాయి. తాజాగా శుక్రవారం ప్రభుత్వ నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు తెలంగాణ ర్ట్రాషం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ అధికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్న టువంటి పోరుకన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి

2లో...



# పేటలో ఏపీ పామాయిల్ రైతు.. విజయం?

**చిత్తయిన ప్రైవేట్ శక్తుల ఎత్తులు**

**ఆయిల్ రికవరీ శోధనకు ట్రయల్‌రన్**

**తెలంగాణాతో సమానమైన ఓఈఆర్**

**దీంతో ఇక్కడి ధరలు ఇవ్వక తప్పని పరిస్థితి**

అశ్వారావుపేట-ప్రభాతవార్త : అశ్వారావుపేటలో ఆంధ్రా ప్రాంత పామాయిల్ రైతులు విజయం సాధించారు. ఎపి వాళ్ళు ఇక్కడ సక్సెస్ కావడమేంటనే సంశయం కలుగుతుంది కదా. మొదటి పంక్తిలో చెప్పింది నిజమే. అక్కడి ధరల స్థిరీకరణకూ., తదనుగుణ ఆరైతుకి శ్రమకుతగ్గ గిట్టుబాటు అందించేందుకూ.,"పేట లోని ఆయిల్‌ఫెడ్ ప్రాసెసింగ్ యూనిట్" వేదికయింది. ఆంధ్రప్రదేశ్ భూభాగంలో పండే ముడిపామాయిల్ (ఎఫ్‌ఎఫ్‌బి) ని క్రషింగ్ చేస్తే రికవరీ శాతం ఎంత వస్తున్నదనే సంశయాన్ని తీర్చుకోవడానికి ఇక్కడ ప్రాసెస్ చేశారు. ఓ మూడు రోజుల పాటు ఈ ప్రక్రియ నిర్వహించారు. 862 టన్నుల ఎపి ఆయిల్‌పాం గెలలను ఆడి, పరిశీలించగా ఈ రెండు రాష్ట్రాల మధ్య ఓఈ ఆర్‌లో పెద్ద తేడా ఏమీ కనిపించలేదని సమాచారం. ఓ అధికారి వద్ద ఈ ప్రస్తావన తెచ్చి సమాచారం కోరగా ఆయన "ఆల్‌మోస్ట్ ఈక్వల్" అన్నారు. ఎపి వారి సరుక్కికూడా 19.36 రికవరీ శాతం వచ్చిందన్నమాట. అసలిదంతా ఎందుకు చేయాల్సివచ్చిందో చూద్దాం.



2 లో..



2వ పేజీలో...

# భూ భారతి అద్భుత చట్టం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11: ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శిల్పారామంలో సాయంత్రం 5 గంటలకు భూ భారతిని ప్రారంభించుకోవడం జరుగుతుందని, అద్భుతమైన చట్టం భూ భారతి అని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ పోరిక బలరాం నాయక్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2025 భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఈ చట్టానికి సంబంధించి అన్ని

## పేటలో ఏపి పామాయిల్ రైతు విజయం ?

**(మొదటి పేజీ తరువాయి..)**

**గిట్టుబాటు ధరకోసం పోరాటం**

తెలంగాణా రాష్ట్రంలోని ముడిపామాయిల్ టన్ను ధర రూ.20 వేలు దాటిపోయింది. రూ.21వేల సూచీని త్వరలోనే తాకబోతున్నదనే వార్తలు కూడా వస్తున్నాయి. ఈ నేపధ్యంలో మన పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతాంగం ఈ ధరలనే ఆశించడం సహజమే కదా. ప్రస్తుతానికి తెలంగాణాతో సమానమైన రేట్లే ఉన్నప్పటికీ., అక్కడి ప్రైవేటు ఫ్యాక్టరీల యాజమాన్యాలు కొన్ని., కూటమి ప్రభుత్వంతో లాబీయింగ్ నడుపుతూ, ధరలను తగ్గించే ప్రయత్నాలు మొదలెట్టినట్లు చెబుతున్నారు. ఆ రాష్ట్రంలో పెదవేగి తప్ప తత్తిమావన్నీ ప్రైవేటు పామాయిల్ ఫ్యాక్టరీలే. దీంతో వాళ్ళంతా సిండికేటయి ప్రభుత్వంలోని కీలక నేతలతో మంతనాలు జరిపి వారి వ్యాపారానికనుగుణంగా రేట్లను పడగొట్టేందుకు తంటాలు పడుతున్నారనే ధృవపడని వార్తలు వ్యాపిస్తున్నాయి. రైతులు పండించే ఉత్పత్తులను (ముడి పామాయిల్) ప్రాసెస్ చేయగా వచ్చే ఆయిల్ రికవరీ శాతపు ప్రాతిపదికన మాత్రమే ఎఫ్ఎఫ్‌బి ధరల స్థిరీకరణ ఉంటుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దీంతో కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు "ఆంధ్రా భూభాగంలో పండే పంటనుంచి తెలంగాణాతో సమానమైన ఓఈఆర్" రావడంలేదంటూ రేట్లు తగ్గించేయా లనే ప్రతిపాదన ప్రభుత్వం ముందుంచినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో అక్కడి రైతాంగమంతా సంఘటితమై ఆంధ్రా ఫ్రూట్‌ని తెలంగాణాలోగల అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలోనే క్రషింగ్ చేసి, రికవరీ ని పరీక్షింపచేసేలా కృషి చేశారు. వీరికి మద్దతుగా మనవద్ద ఓ సీనియర్ మంత్రి కూడా నిలబడి సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఫేషీ నుంచి ఆర్డర్ వేయించుకుని, అధికారికంగా ఆంధ్రాలో పండిన ముడిపామాయిల్ గెలలను తెలంగాణా లో ప్రాసెస్‌చేయించి నిగ్గు తేల్చారు. ఎపి ఆయిల్‌ఫెడ్ అధికారుల సమక్షంలోనే ఈ క్రషింగ్ జరిగింది. కొందరు రైతు సంఘ నాయకులు ప్రక్రియని పర్యవేక్షించారు. అక్కడి సరుక్కీ తెలంగాణా ఉత్పత్తులకు మధ్యన ఆయిల్‌రికవరీలో ఏమాత్రం తేడా లేదని తేలిపోయింది. దీంతో ఇక్కడ చెల్లించిన ధరలే అక్కడా చెల్లించక తప్పదు. ప్రైవేటు లాబీయింగ్ ఒకవిధంగా విఫలమైందనే అంటున్నారు.

## భద్రాద్రి జిల్లాలో బ్లఫ్ మాస్టర్‌లు...

**(మొదటి పేజీ తరువాయి..)**

పెట్టించి వారిని నిలువునా ముంచేస్తున్నారు. బ్లఫ్ మాస్టర్ సినిమాను తలపించే విధంగా ఓ పది మంది కలిగిన ముఠా ఇప్పుడు జిల్లాలో హల్‌చల్ చేస్తుంది. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని వారి కళ్ల ముందే కలశంలో బియ్యం తిరుగుతాయని, అవి ఉరుకుతాయంటూ చూపించి మరీ వారి నమ్మకంపై దెబ్బ కొడుతున్నారు.

తెలంగాణ, ఆంధ్రాలో ఇప్పుడు ఇదే ట్రెండ్ నడుస్తోంది. ఓ పది మంది ముఠాగా ఏర్పడి అందులో కొందరు రైస్ పుల్లింగ్ అంటూ నమ్మ బలికించడం.. మరో ఇద్దరు ముగ్గురు పోలీసుల గెటప్ వేసుకొని వారిని వెంబడించినట్లు చూపించడంతో వారు ఆ డబ్బులను తీసుకొని చాకచక్యంగా పలాయనం చిత్తగిస్తున్నారు. ఇదంతా చూసిన వారంతా అసలు తమ కళ్లముందు ఏం జరుగుతుందో కూడా గుర్తించలేని పరిస్థితి నెలకొంటోంది. వారి సెల్ఫోన్లలో మొత్తం రైస్ పుల్లింగ్‌కు సంబంధించిన వీడియోలు ఉండటంతో అది చూసిన వారంతా నిజమని నమ్మి వారి చేతిలో దగా పడుతున్నారు.

**– భద్రాద్రి జిల్లాలో రైస్ పుల్లింగ్...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా రైస్ పుల్లింగ్ ఇప్పుడు జోరుగా సాగుతోంది. ఓ పది మంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి పాత నాణాలు, చెంబులతో ఈ రైస్ పుల్లింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. రైస్‌పుల్లింగ్ అయితే అదృష్టం వస్తుంది.. అని చెప్పి నమ్మ బలికిస్తారు. డబ్బులున్న వారిని ఆసరాగా చేసుకుంటారు. రైస్ పుల్లింగ్ అయితే లక్ష్మీకళ ఉంటుందని చెప్పి ముందుగా రూ.2 లేదా రూ.3 లక్షలు పెట్టిస్తారు. ఇద్దరు ఖాకీ ప్యాంట్, పోలీస్ షూ.. టీ షర్టులు వేసుకొని పోలీస్ కటింగ్‌తో నంబర్ లేని కారు వేసుకొని వచ్చి సడన్‌గా ఆ ఇంటి ముందుకొచ్చి ఆగగానే ఆ డబ్బులు తీసుకొని వీళ్లు ఉరుకుతారు. వారిని తరముతున్నట్లు నకిలీ పోలీసులు వెంట పడతారు. ఇదంతా మాయలా కళ్ల ముందే జరుగుతున్నా కానీ డబ్బులు కోల్పోయిన వారు ఏం చేయలేని స్థితిలో ఉండిపోతున్నారు. డబ్బులు ఇచ్చి మోసపోయిన వాళ్లు ఫిర్యాదు కూడా ఇవ్వ లేదు. ఈ ముఠాలో మొత్తం పది మంది ఉన్నారు. ఈ పది మందిలో మెయిన్ ఇద్దరు డబ్బులు పంచుకొని మిగిలిన వారికి రూ.10 నుంచి రూ.20 వేలు ఇవ్వడంతో వారు గొడవపడటంతో ఆ విషయం బయట పడింది. దీనిపై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి రైస్ పుల్లింగ్ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాలని, అమాయకులు మోసోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మావోలకు ఎదురు దెబ్బ

**(మొదటి పేజీ తరువాయి..)**

తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హో దాలో పనిచేయుచున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు ఏసిఎమ్03, పార్టీ సభ్యు డు01, ఆర్పీసి కమిటీకి చెందిన 18 మంది, మొత్తం 22 మంది ములుగు ఎస్పీ ముందు లొంగిపోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారి వివరాలను వెల్లడించారు.

ములుగు జిల్లా వెంకటాపురం మండలం యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస ఏసిఎమ్ (పిపిసిఎం) హోదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. ఇతను 2010 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆద్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనలలో పాల్గొ న్నారు. ఇతను 2013 సంవత్సరంలో పార్టీ సభ్యుడు హోదా నుండి ఏసీఎం గా ప్రమోషన్ పొందారు. ఇతను మార్చి 2017 లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త చెరువు అంబుష్ ఘటనలో 12 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన సంఘటనలో, అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో మరియు ఏప్రిల్ 2021 సంవత్సరంలో టేకులగుర్మా గ్రామం వద్ద పోలీసులపై చేసిన దాడిలో డిఆర్జి/సీఆర్పీఎఫ్ జవాన్లు 24 మంది మరణించిన ఘటనలలో పాల్గొన్నట్లు తెలిపారు. చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ అలియాస్ జోగా పామెడ్ ఏరియా కమిటీలో ఏసిఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్పీసి కి మిలిషియా చీఫ్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017 ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో మరియు పామెడ్ పిఎస్ పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటన లో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కి చెందిన కట్టమ్ దేవా, ముచ్చకి వీక్రమ్, మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. చతిస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని, తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ఓఎస్ డిప్యూటీ కమాండర్ మరియు ఏసీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016 సంవత్సరంలో పార్టీలో చేరి 2020 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందాడు. ఇతను 2017 లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి చెందిన సంఘటనలో, అదేవిదంగా 2020 లో జరిగిన మిన్పా దాడిలో 17 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో, 2021 టేకులగూడెం దాడి 22 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో తొగ్గూడెం దాడి (2022) లో 2 డిఆర్జి జవాన్లు మృతి చెందిన సంఘటనలో, ఇతగూడెం దాడి (2022) లో 1 పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో పాల్గొన్నాడు. అలాగే పూణెం సుక్కు, ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేశాడు. ఆదేవిదంగా మావోయిస్టు పార్టీ యొక్క కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, మరియు కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య, హనుమ మడవి, వెట్టి వెంకన్న, మాససోడి, మడకం దేవా, మడవి జోగా, బిరబోయిన నారాయణ, సోడి మాసు, దూడి జయరాం, మజ్జి విజయ్, షూరిటీ రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, కల్లూరి తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ, మజ్జి సుశీల సభ్యులు లొంగిపోయారు. వీరు మావోయిస్టులకి పోలీసుల సమాచారం, బియ్యం, కూరగాయలు ఇతర వస్తువులను చేరవేసేవారు. ఈ సందర్భంగా ములుగు ఎస్పీ అజ్ఞాతంలో పనిచేస్తున్నటువంటి సిపిఐ మావోయిస్టు నాయకులు సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని, లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి మరియు పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందించడానికి ములుగు పోలీస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్సై తిరుపతి, కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ మరియు సిబ్బందిలు పాల్గొన్నారు.

**–సీజీ నారాయణలో ఆయుధాలతో ఐదుగురు లొంగుబాటు**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన కందుల్‌పర్‌లో పోలీసులు శిబిరాన్ని ప్రారంభించిన వెంటనే ఐదుగురు మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా శుక్రవారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో జనతా ప్రభు త్వ అధ్యక్షుడితో సహా పర్‌కోట్, పెద్ద క్యాడర్ ప్రాంతాల నుండి క్రియాశీల నక్సలైట్లు ఉండగా, సమాజంలోని జనజీవన స్రవంతిలోకి తిరిగి వస్తామని ప్రమాణం చేశారు. లొంగిపోయిన నక్సలైట్లంతా కుతుల్ ఏరియా కమిటీ ఆధ్వ ర్యంలో చాలా కాలంగా చురుగ్గా పనిచేసి హింసా త్మకంగా విసిగిపోయారని ఎస్పీ వెల్లడిం చారు. జిల్లాపోలీసు యంత్రాంగం, భద్రతా బలగాలు, పరిపాలనా వ్యూహం యొక్క ప్రధాన విజ యంగా అభివర్ణించారు. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి ఇది ఒక పెద్ద అడుగుగా పరిగణిం చవచ్చని అన్నారు. లొంగిపోయిన నక్సలైట్లకు రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానంలో అవసరమైన అన్ని సౌకర్యాలు మరియు మద్దతు అందించబడుతుందని, ఈ లొంగుబాటు ప్రచారం ఇప్పుడు మావోయిస్టు భావజాలంతో ప్రజలు విసుగు చెంది, జనజీవన స్రవంతిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని సూచిస్తుందని నారాయణపూర్ ఎస్పీ పేర్కొన్నారు.

## భూ భారతి అద్భుత చట్టం

**(మొదటి పేజీ తరువాయి..)**

రూల్ స్ రూపుదిద్దామన్నారు. ప్రతి అంశానికి రూల్ పెట్టామని భూములున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఎలాంటి రూల్స్ పెట్టలేకుండా ఆప్పటి ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి సుమారు 1.57లక్షల ఎకరాల భూమి తాకట్టుపెట్టిందన్నారు. అందుకే ధరణి బంగాళఖాతంలో వేసి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 2025 భూ భారతి చట్టాన్ని అసెంబ్లీ సాక్షిగా తీసుకువచ్చిదన్నారు. గత ప్రభుత్వ పెద్దలు రూ.8.19లక్షల కోట్లు అప్పుచేసి ఫాంహౌజ్‌లో రెస్ట్ తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా నిరుపేదలకు ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం పథకాలు అందజేస్తుందన్నారు. అన్ని వర్గాల పేదలకు 200 యూనిట్స్‌ఫ్రీ కరెంట్, ఉచిత బస్, రూ.500లకే గ్యాస్, సన్నబియ్యం ఇవ్వడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. 10 రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఇప్పటికే ప్రతి మండలానికి ఇందిరమ్మ ఇళ్లు మోడల్‌గా ఒక గ్రామానికి ఇచ్చామని, ఐదు రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అత్యధికంగా రాష్ట్రంలో రైతులు ధాన్యం పండిస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మద్దతు ధరతో పాటు రూ. 500లు బోనస్ యాసంగిలో కూడి ఇస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి సుమారు 4వేల మంది యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా రూ.50వేల నుంచి రూ.4లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తామన్నారు. ఏజెన్సీలో ప్రాంతంలో గిరిజనలు, గిరిజనేతరులు రెండు కళ్లు ఎవ్వరిని నొప్పించకుండా అందరికి న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ఉండబోతుందన్నారు. పినపాక నియోజకవర్గంలో పులుసు బొంత ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలోనే శంకుస్థాపన చేయన్నుట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ పోరిక బలరాం నాయక్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, పోలెబోయిన శ్రీవాణి, బట్టా విజయ్‌గాంధీ, అశోక్ చక్రవర్తి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు పాల్గొన్నారు.

## 25 లోగా అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఉపాధి అధికారి మాధవి**

**ఖమ్మం, ఏప్రిల్ 11ప్రభాతవార్త :**

2025.2026 నియామక సంవత్సరానికి అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం జిల్లాలోని నిరుద్యోగ అవివాహిత యువకులు ఏప్రిల్ 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరిల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్ మెన్ కు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏమైనా రెండు కేటగిరిలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అదే విధంగా ఐటిఐ, డిప్లొమా, ఎన్ సి సి అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, 13 భాషాలలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని, అభ్యర్థులు www.joinindianarmy.nic.in సందర్శించి తమ పేర్లను ఏప్రిల్ 25 లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆన్లైన్ తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత వెబ్ సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చని, అప్డేట్స్ కొరకు వెబ్ సైట్, అభ్యర్థులు వారి ఈ మెయిల్ ఐడిని పరిశీలించాలని, మెరిట్ ప్రకారం ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు సికింద్రాబాద్ లోని రిక్రూట్మెంట్ కార్యాలయం ఫోన్ నెంబర్ 040 27740205లో సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గాడ్సే వారసులను అడ్డుకుందాం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

స్వాతంత్రం వచ్చిన 6 నెలల్లోనే గాంధీజీని గాడ్సే హత్య చేశాడని, గాడ్సే వారసులను అడ్డుకుందామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను ఖమ్మం నగరంలో నిర్వహిస్తుంది అన్నారు. ఖమ్మం నగరం 47,35 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు (రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్) పాల్గొని ప్రసంగించారు . కాంగ్రెస్ నేతలు మిక్కిలినేని నరేంద్ర , కొప్పెర ఉపేందర్,కన్నం ప్రసన్న కృష్ణ, ముస్తఫా రఫీద బేగం,బాణాల లక్ష్మణ్ ఓ బి సి పట్టణ అధ్యక్షులు), ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు), బోజేడ్ల ఏఎంసీ సింగం రావు, వెంకన్న టైలర్స్) పాల్గొన్నారు.

## బాంబులు పేల్చడంతో కాలిపోయిన గడ్డి

### - తృటిలో తప్పిన పెను ప్రమాదం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**



తమ నాయకుడి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మరింత అత్యుత్సాహం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో భాగంగా బాణసంచాలు, బాంబులు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయితే అది వక్రించి పెను ప్రమాదానికి దారి తీసినట్లైంది. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో బాంబులు కాల్చడంతో ప్రస్తుత వేసవి కాలంలో ఎండిపోయిన గడ్డి మొత్తం తగలబడిపోయింది. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకుంది. అసలు ఏం జరిగిందని గ్రహించేలోపు మంటలు చెలరేగడంతో అక్కడ ఉన్న వారు వాటర్ క్యాన్లతో నీళ్ల చల్లి మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ నుంచి జలాల్ మాట్లాడుతూ... అసలు బాంబులు కాల్చుకోవడానికి అనుమతులు ఉన్నాయా లేవా... పోస్టాఫీస్ సెంటర్‌లోని గ్రీనరీ మొత్తం తగలబడింది. పెద్ద ప్రమాదం జరిగి ఉంటే బాద్యత ఎవరిదని ఆయన ప్రశ్నించారు. ఒకసారి మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి కార్యక్రమాలు జరిగినా మున్సిపల్ ఆస్తులకు నష్టం జరగకుండా చూడాల్సిన బాద్యత అధికారులపై ఉంది. అనుమతులు ఇచ్చినప్పుడు గైడ్‌లైన్స్ ఇస్తున్నారు. పెద్ద ఎత్తున ప్రమాదం సంభవిస్తే బాద్యులు ఎవరని ప్రశ్నించారు. రాబోయే కాలంలో అయినా ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరుకుంటున్నాం. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాంబులు, ప్రదర్శనకు అనుమతి ఇచ్చిన వాటిపై విచారణ జరిపించి నష్టానికి పరిహారం వసూలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో బాంబులు పేల్చి ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలితప్పిన పెను ప్రమాదంబాగా రద్దీగా ఉన్న ప్రాంతం వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి మరోపక్క చుట్టుపక్కల పెద్దపెద్ద ఫ్లెక్సీ హోడింగులు ఉన్నాయి అవన్నీ అంటుకొని ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారు అందులో ఎండాకాలముబాంబుల అనుమతి ఎవరు ఇచ్చారు మున్సిపల్ అధికారులు జరిగిన ప్రమాదం పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

---

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్ ఢీకోని శుక్రవారం వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. పోడియం దినేష్ అనే వ్యక్తి (39) స్వస్థలం చతిస్గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా చెందిన వ్యక్తి కాగా కూలి పనుల నిమిత్తం ప్రస్తుతం ములకపల్లి మండలం ధర్మ నగర్ వద్ద నివసిస్తున్నాడు. కూలి పనిమీద సుజాతనగర్ వచ్చాడు. కుమారుడితో రోడ్డు దాటుతుండగా భద్రాచలం డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు ఖమ్మం నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు అతనిని ఢీకొట్టడంతో గాయాల పాలైన వారిని స్థానికుల సహాయంతో హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించరు అప్పటికే దినేష్ మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఆ సమయంలో మృతదేహం పక్కన ఉన్న కుమారుడికి గాయాలు కాగా ఆ అబ్బాయికి మాటలు సరిగ్గా రాక.. అది తెలుగు భాష కాకపోవడంతో, కొద్దిసేపు ఎవరు, ఎక్కడివారు అనేది ఎవరికి అర్థం కాకుండా పోయింది. మృతుడి బంధువులు వచ్చే వారికి కూడా సమాచారం తెలియ రాలేదు. మృతుడికి భార్య లక్ష్మి, ఒక కుమారుడు 4, సంవత్సరాల వయసు కాగా ముగ్గురు కుమార్తెలు కూడా ఉన్నారు. మృతుడి తమ్ముడు పాండు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వారి దయనీయ స్థితిని చూసిన వారు చలించారు. మృతదేహాన్ని తమ స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు కూడా డబ్బులు లేకపోవడంతో జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వారికి ఇంటికి మృతదేహానికి తీసుకెళ్లే విధంగా సహకారం చేస్తామని చెప్పారు.





## వరకట్న వేధింపు కేసులో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌కు జైలుశిక్ష

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

వర్నకట్న వేధింపు కేసులో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌కు శుక్రవారం జైలుశిక్ష, జరిమానాను జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి వి.శివనాయక్ విధించారు. వివరాలలోకి వెళితే .. బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో లక్కి సంతోష్‌కుమార్ అనే సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌పై వరకట్న వేధింప కేసు నమోదు కాగా శుక్రవారం తుది తీర్పును వెలువరిస్తూ ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.2వేల జరిమానాను న్యాయమూర్తి విధించారు. ఈ కేసులో ఏపీపీగా కే.శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్‌గా వై.బాబు వ్యవహరించారు.

---

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దబండిరేవు గ్రామానికి చెందిన సోయం మధు (18) అనే యువకుడు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ప్రమాదవశాత్తు బావిలో పడి గాయాలపాలై చికిత్స పొందుతూ మృతిచెందాడు. దుమ్ముగూడెం మండల సరిహద్దు రాష్ట్రం యాంపురం గ్రామానికి తమ బంధువుల వద్దకు గత రోజుల క్రితం వెళ్ళిన మృతుడు సోయం మధు ప్రమాదవశాత్తు నేలబావిలో పడగా తలకు తీవ్రగాయాలు అయ్యాయి. గమనించిన తోటి బంధువులు గాయాలపాలైన మధును బయటకు తీసి చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు. వైద్యుల సూచనల మేరకు హైద్రాబాద్ తరలించగా చికిత్స పొందుతూ మధు మృతిచెందాడు.

---

## ఇద్దరు యువకులపై కత్తితో దాడి

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలం పుసుగుప్ప గ్రామంలో ఇద్దరు యువకులపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసాడు వారి పరిస్థితి కొంత ఆందోళన కరంగా ఉంది. ఈ ఘటనకు సంభందించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం పూసుగుప్ప గ్రామానికి చెందిన సోడి వినోద్ తాటి భూపతి అనే ఇద్దరు యువకులు తమ వ్యక్తి పనుల మీద చర్లకు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో అదే గ్రామనికి చెందిన ఆటో డ్రైవర్ పండా కృష్ణ మూర్తి చర్ల నుండి స్వగ్రామానికి వెళ్త అటుగా వెళ్తున్న ఇద్దరు ద్విచక్ర దారుల పై వాహనాలను ఢీ కొట్టేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వారి మద్య స్వల్ప వాగ్వాదం జరిగింది. దీంతో తన దగ్గర ఉన్న కత్తితో ఇరువురిపై దాడి చేసాడు. ఈ ఘటనలో ఉద్దరికీ తీవ్రగాయాలు అవ్వడంతో 108 సాయంతో చర్ల వైద్యశాలకు తరలించి ప్రధమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యంకోసం భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి కొంత ఆందోళన కరంగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై పొలీసులు విచారణ చేపట్టారు.

---

## విఎం బంజర్ బస్టాండ్ లో గంజాయి కలకలం

**పెనుబల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

విఎం బంజర్ బస్టాండ్ లో గంజాయి కలకలం రేగింది. విఎం బంజర్ బంజర బస్టాండ్ లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు విఎం బంజర్ పోలీసులు. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రంలోని కోరమనూరు ప్రాంతం నుండి భద్రాచలం మీదుగా భద్రాచలం నుండి విజయవాడకు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారం అందింది. దీంతో విఎం బంజర్ ఎస్సై కె. వెంకటేష్ తన సిబ్బందితో కలిసి పక్కా ప్రణాళికతో వ్యవహరించి గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తి పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన బోయిన వెంకటరమణగా గుర్తించారు. అతని వద్ద నుండి సుమారు 75 వేలు విలువచేసే 1.110 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పంచనామా చేసి వ్యక్తిని, గంజాయిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వ్యక్తి మృతి...

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**



సుమారు 65 నుంచి 70 సంవత్సరాల వయసుగల ఒక గుర్తు తెలియని వ్యక్తి మండలంలోని మైలారం గ్రామంలో మృతి చెందాడు. మైలారం బస్సు షెల్టర్ వద్ద స్పృహ తప్పి పడిపోయి ఉండగా మైలారం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం 6.30 గంటల సమయంలో చనిపోయాడని డాక్టర్ చెప్పారు. సదరు గుర్తు తెలియని వ్యక్తి గత కొంతకాలం నుండి మైలారం పరిసర ప్రాంతాలలో విక్షాటన చేసుకుంటూ బ్రతికేవాడని అతని యొక్క పూర్తి వివరాలు తెలియవని గ్రామస్తులు తెలియపరిచినారు.



---

## తుపాకులతో పట్టుబడ్డ ముగ్గురికి 14రోజుల రిమాండ్



**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండల శివారులో నాటు తుపాకులతో పట్టుబడ్డ ముగ్గురు నిందితులకు కోర్టు 14రోజులు రిమాండ్ విధించగా వారిని భద్రాచలం సబ్‌జైల్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వారావుపేట రేంజ్ పరిధిలోని మండల శివారు గుబ్బలమంగమ్మ అటవీ ప్రాంతంలోని కంట్లం ఈస్ట్ బీట్, కావిడగుండ్ల సెక్షన్ ప్రాంతంలో నాటుతుపాకులతో సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎఫ్ఆర్ఓ మురళి ఆధ్వర్యంలో రేంజ్ సిబ్బంది సహకారంతో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పాల్వంచ ఎఫ్‌డిఓ దామోదర్ రెడి పర్యవేక్షణలో ముగ్గురిపై కేసు నమోదు చేయగా వారిని దమ్మపేట జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా ముగ్గురు వ్యక్తులకు 14రోజుల రిమాండ్ విధించారు. దీంతో ముగ్గురిని భద్రాచలం స్పెషల్ సబ్‌జైల్‌కు పంపించారు.

---

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో, వాహనాలకు అంతరాయం కలిగిస్తున్న వ్యక్తులకు జరిమానా...

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా ఒకరు, పాల్వంచ్ టౌన్ ఎస్. ఐ. డి. రాఘవయ్య వాహన తనిఖీ చేస్తుండగా ఇద్దరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా, చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై విజయ తనిఖీ చేయుచుండగా ముగ్గురు వ్యక్తులు వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తు వ్యాపార సామానుల వల్ల పాదచారులకు ఇబ్బంది కలిగించగా, వారిని కోర్టులో ప్రవేశపెట్టగా ముగ్గురికి జరిమానా విధించారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పొంగులేటి

*బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 12 , ప్రభాతవార్త:*



బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని గౌతమ్ పురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి సోంపల్లి జెడ్ పి రోడ్డు వరకు సుమారు 90 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటీ రోడ్డు పనులకు శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం సారపాక లోని ముత్యాలమ్మ ప్రథమ వార్షికోత్సవ జాతర లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆయన వెంట పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఒ రాహుల్, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ జడ్పిటీసి బట్ట విజయ గాంధీ, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ పిఎసి చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి , యువజన నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భజన ప్రసాద్ ,బూర్గం పహాడ్ టౌన్ ప్రెసిడెంట్ మంద నాగరాజు శగ కిషోర్ , కైపు శ్రీనివాసరెడ్డి, చిప్ప రాజు, దాసరి సాంబ, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడువు సమీపిస్తుంది..

**-రాజీవ్ యువ వికాస్‌కి దరఖాస్తు చేసుకోండి**

**-మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి**

*బూర్గంపహాడ్,ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం వారి ఆర్థిక అభ్యున్నతి కోసం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకం రాజీవ్ యువవికాస్ కు గడువు సమీపిస్తుందని నిరుద్యోగులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోగలరని మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. ఇంకా మిగిలిన దరఖాస్తులను స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రజాపాలన కేంద్రం నందు ఈనెల 14వ తేదీ వరకు స్వీకరించబడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఉద్యోగం లేక ఆర్థికంగా ఎనకబడుతనంతో కుటుంబ జీవనం సాగించడం కష్టమని భావించిన ప్రజా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ అందించే దిశగా నిరుద్యోగ యువకుల కోసం ఈ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు దరఖాస్తు ఫారం ను స్వయంగా పూర్తి చేసి ఆన్లైన్ చేసిన తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో నేరుగా లబ్ధిదారులు వచ్చి అందించవాలని కోరారు .అభ్యర్థుల ఎంపిక విషయం గురించి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఉత్తర్వులు అందలేదన్నారు. ఎంపిక ప్రక్రియ ఏ విధంగా ఉండబోతుందనే విషయాన్ని త్వరలోనే ప్రభుత్వ గైడెన్స్ అనుసరించి వివరిస్తామని తెలిపారు. మొత్తం మండలంలో ఏఏ వర్గాల వారు ఎంతవరకు దరఖాస్తులు చేసుకున్నారు క్యాటగిరి వైడ్ గా విభజన చేస్తామని తుది గడువు పూర్తయ్యాక పూర్తి వివరాలు తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంపీక ప్రక్రియ ఏ విధంగా ఉండబోతుందని వివరాలు మాత్రం ఇప్పటివరకు అందలేదు అన్నారు .ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా రుణాలు మంజూరు చేయిస్తామని దరఖాస్తుదారుల నుండి డబ్బులు అడిగినట్లయితే వారి వివరాలు తమ దృష్టికి తీసుకురావాలని ఎటువంటి రూపాయి కూడా అలాంటి వారి మాటలు నమ్మి ఇవ్వవద్దని తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకం ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు మండలంలో దరఖాస్తుదారులను కాకా పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువయకాస్ పథకం ఉండాలనే లక్ష్యంతో అర్హత కలిగిన వారికే పథకం అందాలని పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు.

# జ్యోతి రావు పూలే దేశానికే ఆదర్శం -సీపీయం

*సారపాక, ప్రభాతవార్త :*



విద్య విధానంలో బడుగు బలహీన వర్గానికి విద్య అందించిన ఆదర్శమూర్తి జ్యోతి రావు పూలే అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక కార్యాలయంలో జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగాపూలే పటానికి పూలమాలేసి జోహార్లు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కె అబిదా, మీనా, నాగమణి, మరియమ్మ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించిన విప్లవకారుడు జ్యోతిరావు పూలే

**-సిపిఎం మచ్చా వెంకటేశ్వర్లు**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .... అణగారిన వర్గాల కోసం విద్యని ఆయుధంగా మలిచిన మహా సామాజిక ఉద్యమ నేత, కుల, దోపిడీ రహిత సమాజం కోసం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు.కుల,దోపిడీ రహిత సమాజం కోసం ఉద్యమించినవాడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.నాటి బ్రాహ్మణ ఆధిపత్యం సమాజంపై తన అస్త్రాన్ని ఎక్కుపెట్టారని అన్నారు. నాడు సమాజంలో నెలకొన్న దురాచారాలకు వ్యతిరేకంగా సంస్కరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారని, స్త్రీ అభివృద్ధి సమాజ అభివృద్ధిగా భావించి ముందుకు నడిపించిన మహా నాయకుడు అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్,మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వై.శ్రీను బాబు, మండల కమిటీ సభ్యులు కాక కృష్ణ , కల్లూరి లయ్య, వర్స చిన్నారావు, వీర్రాజు, శ్రీను, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

# ఈ సబ్ రిజిస్టర్ మాకొద్దు... మంత్రి గారూ...

**-సబ్ రిజిస్ట్రార్ పై మంత్రికి ఫిర్యాదు**

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తరచూ మద్యం సేవించి విధులకు హాజరవుతూ, కార్యాలయంకు వచ్చే ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్న సబ్ రిజిస్టర్ మాకొద్దు అంటూ పలువురు స్థానికులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేసి, వినతి పత్రం అందించారు. శుక్రవారం బూర్గంపాడ మండలంలో పర్యటించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన స్థానికులు తమ గోడును మంత్రికి వెళ్లబుచ్చుకున్నారు. ఐదు మండలాలకు సేవలు అందించవలసిన బూర్గం పహాడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్గా నియమితులైన సీనియర్ అసిస్టెంట్, ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ తరచు మద్యం సేవించి కార్యాలయానికి హాజరవుతున్నారని స్థానికులు మంత్రికి తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాద లేకుండా మాట్లాడుతూ, అకారణంగా గొడవలు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. సర్టిఫికెట్స్ కోసం వచ్చే ప్రజలను లంచాలు అభ్యర్థిస్తూ, ఇవ్వకపోతే కాలయాపన చేస్తూ నానా ఇబ్బందులకు పెడుతున్నారని వాపోయారు. సదరు రిజిస్ట్రార్ గతములో పని చేసిన చోట మూడు సార్లు సస్పెండు అయి ఉన్నాడని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయినా తీరు మార్చుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకుని, వేరే రిజిస్ట్రార్ ను బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో నియమించి మండలం లోని ప్రజలకు న్యాయము చేయాలని స్థానిక ప్రజలు మంత్రిని కోరారు.

# ఎస్ఎఫ్ఐ (ఎస్ఎఫ్ఐ) 5వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలు 2025 ఏప్రిల్ 25,26 ,27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ తెలిపారు. భద్రాచలం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ,డిగ్రీ, పీజీ కాలేజీ నందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో 10లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని నిత్యం రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.రాష్ట్ర విద్యారంగా పరిరక్షణకు విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కాస్తున్న ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు ,మేధావులు సామాజికవేత్తలు అందరు కలిసి ఈ నెలలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాజు, నవీన్, పల్లవి, నవ్య, దీప్తి, కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పర్ణశాల దేవాలయంలో వైభవంగా వసంతోత్సవం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారికి అత్యంత వైభవంగా వసంతోత్సవాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. వసంతోత్సవంలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. స్థానిక భక్తులంతా వసంతోత్సవం తదుపరి స్వామి వారితో పాటుగా తిరువీధి సేవలో పాల్గొని తరించారు. అలాగే నిత్య కార్యక్రమాలైన నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణ, సాయంత్రం తిరువీధి సేవ అన్ని కార్యక్రమాలను కూడా యధావిధిగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాంప్రదాయానుసారంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు కారంపూడి కిరణ్ కుమార్ ఆచార్యులు, ప్రతాపురం భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, రాజగోపాలాచార్యులు, నరసింహాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అటానమస్ ఫస్ట్ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలు విడుదల

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ అధికార ప్రతినిధి డా. చిన్నప్పయ్య, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జాన్ మిల్టన్, పాల్వంచ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మ, వైస్ ప్రిన్సిపాల్ హావీలా సిఒఈ డా. శ్రీను,అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, సిపిడిసి ప్రెసిడెంట్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (అల్యూమ్ని) ప్రెసిడెంట్ డా. కామేశ్వరరావు, సెక్రటరీ తోటమల్ల బాలయోగి,అధ్యాపక బృందం తదితరులు పాల్గొని ఈ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా...కళాశాల విద్యాశాఖ అధికార ప్రతినిధి డా. చిన్నప్పయ్య మాట్లాడుతూ... కళాశాల అటాన్ మస్ సాధించటం గొప్ప విషయమని, తొలి ఫలితాలను ఎంతో కష్టపడి విడుదల చేసినందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు. విద్యార్థిని,విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు.

# గర్భిణీలకు అవగాహన

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోషణ పక్షం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు జాగ్రత్తలు, ఆరోగ్య సూచనలు, తినే ఆహారంపై అవగాహన సదస్సు ను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా భద్రాచలం శాసన సభ్యుడు డా.తెల్లం వెంకటరావు హాజరై మాట్లాడుతూ ..గర్భిణీలకు తగిన జాగ్రత్తలు, ఆకుకూరల ప్రాముఖ్యత, మరియు గర్భధారణ సమయంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల నివారణ పై ప్రసంగించారు. గర్భిణీ స్త్రీలు బాలింతల కోసం పోషణ, ఆరోగ్యం, మరియు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సీడీపీఓ జ్యోతి గర్భిణీలకు అందించబడే పోషకాహారం, ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ జ్యోతి,ఫీల్డ్ కో.ఆర్డినేటర్ స్వాతి, అంగన్‌వాడీ సూపర్వైజర్లు చంద్రకళ,ఐజిడి ఎస్డీవో నుండి ఫీల్డ్ కోఆర్డినేటర్లు ప్రమీల, స్వాతి,అనసూయ, సుశీల, రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ అమరావతి,తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198వ జన్మదిన వేడుకలు



**రుద్రంపూర్, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిసి, ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్, అసోసియేషన్ సభ్యులు పెద్ద మొత్తంలో హాజరైన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, బిసి ఓబిసి అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ సకినాల సమ్మయ్య, ఏరియా సెక్రెటరీ వై.రవి, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఏఐటీయూసీ జే.గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ ఐఎన్‌టియూసి, ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం(పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం(ఐఈ) ఎన్.యోహన్, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, ఇతర అధికారులు మరియు అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...




**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీ కాన్ఫరెన్స్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన మహత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ప్రసంగిస్తు... మహత్మ జ్యోతిరావు పూలే ఆధునిక సామాజిక ఉద్యమ కారుడు అని మహత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మారపాక రమేష్, కిలారు పురుషోత్తం, కటకం పుల్లయ్య, యసా యుగేందర్ తదితరులు ప్రసంగిస్తు మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోపి కృష్ణ, కార్యదర్శి మాధవ రావు, కార్యవర్గ సభ్యులు పార్వతి, రమేష్, చిన్ని కృష్ణ, అరుణ్, సినియర్ న్యాయవాదులు పురుషోత్తమరావు, బాబురావు, ఉదయ్ భాస్కర్, మనోహర్ రావు, రమేష్ కూమార్ మక్కడ్, కొదుమురి సత్యనారాయణ, విజయ భాస్కర్ రెడ్డి, సాదిక్ పాషా, కామేష్, సునీల్, సామంత్, అనుదీప్, అన్నపూర్ణ, శాంత, నీలావేణి, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు అక్షరజ్యోతి పూలే

**- జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శం**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**




అణగారిన వర్గాలకు అక్షర జ్యోతిలా మారిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావుపూలే అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పూలే 198వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కామేష్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని పూలే భావించారని, అక్షరాలను ఆయుధంగా చేసుకుని అణగారిన వర్గాల విద్యాభివృదికి కృషి చేశారని, సమసమాజ స్థాపన కోసం పూలే చేసిన పోరాటాలు చూపిన కార్యదీక్షత ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. పూలే సంఘ సంస్కరణలు తీసుకువచ్చే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తనతో పాటు తన సహచరురాలు సావిత్రిభాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఉపాధ్యాయురాలిని చేశారని, పూలే దంపతులు 54 విద్యాలయాలు నిర్మించారని కొనియాడారు. మహిళల హక్కులు, విద్యా బోధన, సతీ సహగమనికి వ్యతిరేకంగా పోరాడి స్త్రీలకు పునర్వివాహలు జరిపించారన్నారు. నేటి యువత అయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.


## అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావుపూలే

**- సామాజిక అణచివేతలపై పూలే పోరాటాలు ఆదర్శం**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**కొత్తగూడెం, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, మహిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో అక్షరాస్యత కేవలం 11 శాతమేనని, సమాజంలో 89శాతం మందిని చదువుకు దూరం పెట్టిన పరిస్థితిలో ప్రధానంగా దళిత, బహుజన, మహిళలకు జ్యోతిరావు పూలే వారిలో జ్ఞాన కాంతులు వెలిగించారని కొనియాడారు. కులం పేరిట, ధర్మం పేరిట ప్రజలను అజ్ఞానంలో ఉంచేందుకు చేసిన కుట్రలను తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పూలే తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. దళిత, బహుజన, స్త్రీల చదువుకోసం 1848లోనే తన సహచరి సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ సహకారంతో భారత దేశంలో తొలి పాఠశాలను స్థాపించాడని, గ్రామాల్లో ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడని, బాల్యవివాహాల రద్దు, వితంతు స్త్రీల పునర్ వివాహం కోసం కృషి చేసి వారికి మెరుగైన జీవితం అందించారని కొనియాడారు. స్వేచ్ఛా, సమానత్వం, సంక్షేమం, అందరూ ఆనందంగా బ్రతకాలన్న లక్షల్ని తన జీవితంలో భాగం చేసుకొని జీవితాన్ని సార్థకత చేసుకున్న పూలే నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశించిన లక్షలను నెరవేర్చేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, బత్తుల సురేష్, కత్తెర్ల రాములు, అజీజ్, కొచ్చెర్ల జోసెఫ్, కొచ్చెర్ల రాకేష్, సోమయ్య, బాజోజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పాతకొత్తగూడెంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**



ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి యూత్ సభ్యులు బండిపల్లి.కిరణ్, మంద.సాంబయ్య ఇల్లందుల.ప్రవీణ్, బానోత్.రవి, మోహన్, వెంకట్ పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.. ముఖ్య అతిథులుగా వన్ టౌన్ సిఐ కరుణాకర్ గారు త్రీటౌన్ సీఐ శివప్రసాద్ గారు విచ్చేసి. మహాత్మ జ్యోతిరావు పూలే గారు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వన్ టౌన్ సిఐ కరుణాకర్ గారు మాట్లాడుతూ... భారతదేశంలో బలహీనవర్గాల పురోగమన చరిత్రతో జ్యోతిరావు పూలే చరిత్ర ముడిపడింది. మహిళలకు దళిత బహుజన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలని పరితపించడమే కాకుండా ఉద్యమించిన వ్యక్తి జ్యోతిరావు పూలే. ఒకరి సహాయంకొరకు ఎదురు చూడకుండా తానే ఆ బృహత్తర కార్యక్రమానికి ముందుకు వచ్చిన వ్యక్తి.మాత్మ జ్యోతిరావు పూలేను యువత ఆదర్శంగా తీసుకోని గొప్ప స్థానంలో ఉండాలన్నారు.. త్రీటౌన్ సీఐ శివప్రసాద్ గారు మాట్లాడుతూ.. ఆధునిక యుగ వైతాళికుడు తన తెలివితేటలను, ఆస్తిని సమాజపరం చేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శి అయ్యాడు మహాత్మ జ్యోతిరావు పూలే. విద్యతోనే సమాజం మారుతుందని గుర్తించారు అందుకే తన భార్య సావిత్రిబాయి పూలేని చదివించారు. మహిళ ఉద్యమకారిణిగా నిలిపారు. దేశంలోనే మొదటిసారిగా బాలికల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారన్నారు.. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు అందరూ పాల్గొనడం జరిగింది.

## వీకే వర్క్‌షాప్‌లో జ్యోతిరావుపూలే వర్ధంతి

**రుద్రంపూర్, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

సింగరేణి సీ అండ్ ఎం డీ ఆదేశానుసారం వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు ఫూలే 198వ జయంతి వేడుకలు వర్క్ షాప్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఉపేందర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ ...సమసమాజ స్థాపనకు కులపీడన విముక్తి కొరకు అణగారిన వర్గాలకు సమానమైన విద్య కొరకు కృషి చేసిన మహనీయుని జయంతి వేడుకలను సింగరేణి లో మొట్టమొదటిసారిగా మహాత్మ జ్యోతి రావు ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అదేశాలివ్వడమే కాక వేడుకల నిర్వహణకు అన్ని ఏరియా లకు 25000 వేల చొప్పున నిధులు కేటాయించిన సీ అండ్ ఎం డీకి సింగరేణి ఉద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు ఎలమందల రవి, రమేష్ బాబు, బాబుదిన్, శ్రీమన్నారాయణ, కెన్నెడీ, ఐమన్స్, సత్యనారాయణ, ఈశ్వర్, నరేష్, అంకుశ్, కనకయ్య, చిరంజీవి, పరశురములు, వర్క్ షాప్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, అప్రెంటిస్ ట్రైనీ లు తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ ప్రాజెక్టును పరిశీలించిన కిసాన్ మోర్చా బృందం

**జూలూరుపాడు, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**



మండలంలో లో రైతు సమస్యలు తెలుసుకోవడానికి కిసాన్ మోర్చా బృందం బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి, కేరళఇన్చార్జి గోలి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో జూలూరుపాడు లోని సీతారామ ప్రాజెక్టును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయం పూర్తిగా వర్షాధారం మీద ఆధారపడిన జిల్లా కావున గోదావరి జలాలను సీతారాం ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లాలో ఉన్న అన్ని చెరువులు కి ముందుగా నీరు ఇవ్వాలి. ఈ ప్రాంతంలో ఉన్న వారికి వ్యవసాయ భూములు కోల్పోయి నీళ్ల ఇవ్వకుండా సాగర్ నీళ్ల వస్తున్న కాలువకే మళ్లీ గోదావరి నీళ్ల తీసుకుపోయి కలపటం దుర్మార్గమన్నారు కాంగ్రెస్ పార్టీ మంత్రులు పక్షపాతంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని. తక్షణమే భద్రాది కొత్తగూడెం జిల్లాలో ఉన్న చెరువులు అన్నిటికీ కూడా కాలువలు తీసి నీళ్లు ఇవ్వాలి ఇవ్వకపోతే బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేయకుండా రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా పంటల బీమా ప్రవేశపెట్టకుండా రైతులను మోసం చేసింద నీ ఆరోపించారు ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలను ఇచ్చి ఈరోజు చేతులెత్తేసిందని. అతి తొందరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం అని అన్నారు తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, మాదినేని సతీష్, నున్న రమేష్, సిరిపురపు ప్రసాద్, చంద్రశేఖర్, తెల్లం నరసింహారావు, భూక్య రమేష్ నిమ్మటూరి రామారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**జూలూరుపాడు, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడి, సామాజిక అసమానతలను తొలగించిన, గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు కుల వ్యతిరేక సంఘసంస్కర్త, స్త్రీ పురుషులు అందరూ సమానంగా హక్కులు అనుభవించాలి అని పోరాడిన గొప్ప మహనీయుడు, జ్యోతిరావు పూలే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ దుద్దుకూరు మధుసూదన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరా వేల్పుల నరసింహారావు, గోపాలరావు,నర్వనేని పుల్లారావు, లచ్చు నాయక్, మోదుగ రామకృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్,రామ్ శెట్టి నాగేశ్వరరావు, మిరియాల కిరణ్ కుమార్ ,దాసరి నాగయ్య, పురస్తాపురపు శ్రీను, గార్లపాటి నరసింహారావు, , కృష్ణ, మాడుగుల నాగరాజు, మాధవరావు, గోపి, వెంకటేష్, మల్కం బద్రం, పత్తిపాటి మోహన్, ,తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




**కొత్తగూడెం, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమ పోస్టర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్‌రావులు ఆవిష్కరించారు. శుక్రవారం కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ స్థాపన కోసం బీఆర్ఎస్ పార్టీ స్థాపించబడి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు ఏప్రిల్ 27 న వరంగల్ ఎల్కతుర్తిలో భారి బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కొత్తగూడెం లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మాజీ ఎంపీపీ లు బాధవత్ శాంతి, భూక్యా సోన, పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మంత పూరి రాజు గౌడ్, ఆత్మకమిటి ఛైర్మెన్ బత్తుల వీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అంబుల వేణు, వేములప్రసాద్,పట్టణ్ఝ్బ పార్టీ నాయకులు బి శ్రీనివాస్, పిల్లి కుమార్, కరాటే శ్రీనివాస్, బొందుగుల శ్రీధర్,మైనారిటీ నాయకులు అహ్మద్ యువ నాయకులు బొమ్మిడి శ్రీకాంత్, అశోక్,నిజాముద్దీన్, నౌతన్, కన్నీ, బాచి, అరుణ్,కిమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుంది

**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**



**చుంచుపల్లి, ఏప్రిల్ 11 – ప్రభాతవార్త:**

పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామంలోని సన్నబియ్యం లబ్ధిదారులు కుంచం మురళి రమాదేవి దంపతుల ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే భేదాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు.




## గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘణంగా నిర్వహించాలి

**- అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలి**

**- మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రభాకర్**

**ఆళ్లపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**



భారతదేశ భారతరత్న రాజ్యాంగ నిర్మాత అన్నివర్గాల ప్రజలకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి గ్రామంలోనూ నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పరమ ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం విలేకరుల సమావేశంలో పాల్గొని వారుమాట్లాడుతూ.. జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ ఆదేశాల మేరకు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం పౌరులకు, ఓటర్లకు సమాన హక్కులను కల్పించి, దేశ సార్వభౌమధికారాన్ని ఆయా దేశాల ప్రజలకు స్వేచ్ఛ సమానత్వాన్ని కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమేనని కొనియాడారు. ఏప్రిల్ 14న జరిగే జయంతి వేడుకలకు, కుల మతాలకతీతంగా, రాజకీయ పార్టీలకతీతంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మున్ముందు భావితరాల ప్రజలకు దిక్సూచిగా నిలిచేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దృఢనిశ్చయంగా ఉండాలని సూచించారు. మాలల ఆత్మ గౌరవాలను భావితరాల ప్రజలకు, అభ్యున్నతికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కరేనని గుర్తు చేశారు. కొందరు విజ్ఞత కలిగిన పెద్దలు సైతం అంబేద్కర్ పేరును, ఆయన రచించిన ఫలాలను సమాధి చేయాలని కుయుక్తులు పన్నడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లోని ఆమోదించడం పట్ల మాలలపై జరిగే కుట్రలో భాగమేనని ఇది భారతదేశానికి సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామాలలోనూ ఘనంగా నిర్వహించేందుకు అంబేద్కర్ వాసులు సంసిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## హైవే సేఫ్టీ రూల్స్ పాటించండి...

**- సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐ ముత్తు లింగంకు వినతిపత్రం**

**పెనుబల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**



ఇటీవల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించాలని, ప్రథమంగా ప్రభుత్వ హాస్పటల్ నుండి వస్తున్న రహదారునికి ఆపోజిట్ గా ఉన్న నేషనల్ హైవే రోడ్డు దాటే సందర్భాలలో అనేకమందికి యాక్సిడెంట్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే రోడ్డు హైవే వారు, పోలీస్ వారు సహకారంతో ఇటువంటి దుర్ఘటన అదుపు చేయటానికి తగిన ప్లాన్ రూపొందించాలని సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సి.ఐ ముత్తులింగం గౌడ్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ సిఐ సానుకూలంగా స్పందించారని, తక్షణమే నివారణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, మండల కమిటీ సభ్యులు తడికమళ్ల చిరంజీవి, వేణువులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### -పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు

నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్తః



రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మానవ వనరుల కేంద్రం నందు 2024 డీఎస్సీ ద్వారా నూతనంగా నియామకమైన 12మంది ఉపాధ్యాయులకు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, మండల పిఆర్‌టియుశాఖ ఆధ్వర్యంలో సేవా గ్రంధాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శేఖర్, టి.రత్నకుమార్, మండల పిఆర్‌టియుశాఖ ప్రధాన కార్యదర్శి టి.సురేష్, సంఘం నాయకులు హరిత, రెహానా, జాన్సీ, ప్రసాద్, అప్పారావు, వెంకటేశ్వరరావు, రామదాసు, ఆశ, మమత, వెంకటలక్ష్మీ, రామారావు, వీరబాబు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో పాలడుగు సమస్యలపై ఆందోళన

### - ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి

వైరారూరల్,ఏప్రిల్11,ప్రభాతవార్త:



వైరా మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వదనద ఆందోళన ధర్నా చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలోని స్థానిక సమస్యలు , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ఇంటింటికి సర్వే చేసి పలు రకాల సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని తెలిఆపరు. గ్రామంలో సంవత్సర కాలం నుండి మిషన్ భగీరథ మంచినీరు రాక త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా చాలాకాలం నుండి వీధిలైట్లు వెలగక రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఉపాధిహామీ పని అందరికి కల్పించడం లేదని, ఉపాధి పని బిల్లులు చాలా కాలం నుండి రావడం లేదని,పంచాయతీ కార్మికులకు వేతనాలు అందడంల ఏదని, అదేవిధంగా అంతర్గత రోడ్లు గుంతలు పడి వర్షాకాలంలో నడవడానికి ఇబ్బందిగా తయారయ్యాయని, అట్టి రోడ్లను సిసి రోడ్లు వేయాలని, పాలడుగు గ్రామం నుండి రాపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం చేయాలని, రేషన్‌కార్డులు సమస్య, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు తదితర సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఐ(ఎం) పార్ట ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వదనద ఆందోళన , ధర్నా చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. సమస్యలు అన్నింటిని వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా ప్రదేశం నుండి భగీరథ మంచినీటి సమస్యపై సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో, వీధి లైట్ల సమస్యలపై ఎంపిడివో, ఎంపివోలతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కొరకు హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని చెప్పడంతో అధికారులు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఏప్రిల్21వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వదనద జరిగే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, పాలడుగు గ్రామ కార్యదర్శి షేక్ మజీద్‌బి, షేక్ షైనాబి, షేక్ రెహానా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్ నందు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పెనుబల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :



వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్ నందు శుక్రవారం జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి రిటైర్డ్ టీచర్ శెట్టి వెంకటేశ్వరరావు పూలమాల వేయగా, సభా కార్యక్రమానికి తాండరాజేశ్వరరావు అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 198వ జయంతి, ఆయన చేసిన సంఘ సేవ కార్యక్రమాలను కొనియాడారు. మహిళా విద్యా వ్యాప్తి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, సిపిఎం మండల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, నల్లమల్ల అరుణ ప్రతాప్, సీ.ఐ.టీ.యూ. నాయకులు వెంకటేశ్వరరావు, హమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి, రిక్షా కార్మిక సంఘం సడిం రాజు బుర్రి సీతారాములు, మల్లెల శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు మరీదు చంద్రశేఖర్, వాసు, రమణ, టైలర్స్ యూనియన్ సీనియర్ నాయకులు ఎస్.కె అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ




నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్తః

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గువ్వలగూడెం గ్రామం నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. గ్రామ వీధులలో వారు నినాధాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కాంగ్రేస్ పార్టీ నాయకుడు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానిస్తోందని ఆయన ఆరోపించారు. దేశంలోని విద్యా వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోన్నదని ఆయన విమర్శించారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్య్రం సాధించి పెట్టిన జాతాపిత మహాత్మాగాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లను బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అవమానిస్తోన్నాయని ఆయన అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రేస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేల ఆధ్వర్యంలో కాంగ్రేస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, మైసా శంకర్, దోసపాటి చంద్రశేఖర్, జంగం లక్ష్మీనారాయణ, ఆర్.బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, ఎస్‌కే.సుభాన్‌మియా, కైలాసపు వెంకటేష్, మీసాల నాగేశ్వరరావు, చిట్టెంశెట్టి వెంకటేష్, ఎస్‌కే.మధార్‌సాహెబ్, ఎస్‌కే.ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.




## పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

బోనకల్, ప్రభాతవార్త :



పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె సుజాత అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్వాడీ 1వ సెంటర్ పోషణపక్షం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సెంటర్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందే పౌష్టికాహారమైన బెల్లం పట్టీ, సి రాగులతో తయారు చేయించి గర్భిణులకు, బాలింతలకు చూపించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ..ఏ ఆహారమైతే మనము తీసుకుంటే మన ఆరోగ్యము పెంపొందించి, అనారోగ్య పాలవకుండా శక్తివంతంగా ఉంచి జీవనపరిమాణము మెరుగవుతుందో, అటువంటి ఆహారము ప్రతి ఒక్కరూ ప్రతి రోజు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీలక్ష్మీ, నసీనాబేగం, అంగన్వాడీ టీచర్ కొంగర బేబి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## చదువు యొక్క ప్రాధాన్యతను చాటి చెప్పిన మహా వ్యక్తి పూలే

### - సిపిఎం మండల కన్వీనర్ కొమరం కాంతారావు

### - ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జ్యోతిరావు పూలే 190వ జయంతి కార్యక్రమం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అశ్వాపురంపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు. సిపిఎం మండల కన్వీనర్ కొమరం కాంతారావు మాట్లాడుతు , జ్యోతిరావు పూలే జయంతి సభ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు .జ్యోతిరావు పూలే అందరికీ ప్రాథమిక విద్య ఉండాలని ఆనాడు అనేక పోరాటాలు చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే తన భార్య అయిన సావిత్రి బాయి పూలే కు తన ఇంటి వద్దనే చదువు నేర్పించి మహిళలకు విద్యా అవసరం అని చాటి చెప్పారు. ఆనాడు బ్రాహ్మణులు మాత్రమే చదువుకోవాలని శూద్రులకు చదువు అవసరం లేదనే నిబంధనలను దోచుకొచ్చి ప్రతి ఒక్కరికి చదువు అవసరం అని పోరాడిన వారిలో మొదటి వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్కళ్ళు చదువుకోవాలని చదువు యొక్క ప్రాధాన్యతను చాటి చెప్పిన మహా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మంగయ్య, అడమయ్య, భద్రయ్య, ఉంగయ్య ,సిద్దు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థపు రాజకీయాలకు చిరునామా బీజేపీ

**-తల తాకట్టు పెట్టైన హామీలు అమలు చేస్తాం**

**-రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కరకగూడెం,ప్రభాతవార్త:**

రాజ్యాంగ వ్యవస్థలను తన స్వార్థపు రాజకీయాలకు వాడుకుంటూ బీజేపీ ప్రజలను మోసం చేస్తున్నదని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కరకగూడెం మండలంలోని సమత్ భట్టుపల్లి గ్రామ బొడ్రాయి వద్ద నుంచి





సమీపంలోని అంబేద్కర్ సెంటర్ వరకు ఖిజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ఖి కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి ప్రధాన సెంటర్ వద్ద గల అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తల తాకట్టు పెట్టైనా సరే అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన పేదలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లలు రేషన్ కార్డులు, మహిళకు ఉచిత బస్ సౌకర్యం, సబ్సిడీపై గ్యాస్,రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద వాడు సంతోషంగా ఉన్నాడని పేర్కొన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుమ బిగించాలని గడప గడపకు ఏఐసీసీ పిలుపుతో ఖిజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ఖి కార్యక్రమం ఒక ఏడాది పాటు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మానుకోట ఎంపీ బలరాం నాయక్, పినపాక, భద్రాచలం ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్రావు, పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పిసిసి నాయకులు చందా సంతోష్, నియోజకవర్గ మహిళా నాయకురాలు శ్రీవాణి, నాయకులు తిరుపతయ్య ,ఎర్ర సురేష్ ,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 12.**

రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి పొంగులేటి కి ఘన స్వాగతం పలికారు. పర్యటనలో ఆయన వెంట మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరికా బలరాం నాయక్ నియోజక శాసనసభ్యులు సభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం నియోజవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.మంత్రి పొంగులేటి పర్యటనలో భాగంగా తోలుతా మండల పరిధిలోని ఉప్పాక బ్రిడ్జి నుంచి ఇ బయ్యారం గ్రామం వరకు 96 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు,పోతిరెడ్డి పల్లె నుండి క్రింది గుంపు వరకు 80 లక్షల వ్యయంతో బి టి రోడ్డు నిర్మాణం పనులకు, ,మల్లారం నుంచి వెంకటేశ్వరపురం వరకు కోటి 44 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మల్లారం గ్రామ రైతులు మల్లారం శివారులో గల జూదాల చెరువు కాలువ



సమస్యను తెలపగా సంబంధిత అధికారిని ఆ సమస్య వెంటనే పరిష్కరించి రైతుల చెరువు నుంచి రైతులకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటుండగా మంత్రి అయనను కలిసి పరామర్శించారు.పినపాక నుంచి గడ్డంపల్లి సీతంపేట వరకు నూతనంగా నిర్మించిన బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎక్స్ వి ఎఫ్ సి గ్రాంట్ నిధులతో మండల కేంద్రంలో ఒక కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలోని నిరుపేదలైన కుటుంబాలకు విద్యా వైద్యం గిరిజన గ్రామాలలో మోలిక వసతుల కల్పన కొరకే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అలాగే యువతి యువకులకు, మహిళలకు, సన్న కారు రైతుల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ముఖ్యంగా విద్యా పరంగా ఎంతో శ్రద్ధ చూపి ప్రతి నియోజకవర్గంలో 3500 మంది పిల్లలు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపడుతున్నారని, రాష్ట్రం మొత్తానికి 11600 కోట్ల రూపాయలు మంజూరు చేశారని అన్నారు.మండలంలోనీ చుట్టుపక్కల ఉన్న నిరుపేదలైన కుటుంబాలకు వైద్యులు ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండి వారికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగినన్ని మందులు అందజేయాలన్నారు.ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో పనిచేసే వైద్య సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్,పలు శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**-ఆరోగ్యం, విద్య మాత్రమే మన భవిష్యత్తు తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి**

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:**

మండలంలోని కాచిరాజుగూడెం లో ఆంధ్ర బ్యాంక్ కర్షక సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై క్షేత్ర స్థాయిలో రైతులతో ఇంటారాక్ట్ అవుతున్న సమయంలో మనకు పూర్వపు జనరేషన్ తాతలు, బామ్మలు మన



కంటే మంచి ఆరోగ్యంతో ఉండటం గమనించామని అన్నారు. నేడు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.రైతుల ఆరోగ్యం కన్నా ముఖ్యమైన అంశం మరొకటి లేదని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ రైతుల కోసం మాత్రమే ఉందని, రైతుల కష్టాలను తొలగింపుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నమ్మకం కోల్పోవద్దని, మా స్థాయిలో ఉన్న సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను వదిలి వేయాలని కలెక్టర్ సూచించారు. లంగ్స్, లివర్ కిడ్నీ వంటి శరీర అవయవాలను మనం కాపాడుకోవాలని, ఇప్పటికే కాలుష్యం కారణంగా కొంతమేర ఆహారం కలుషితం అవుతుందని, దీనికి చెడు అలవాట్లు తోడైతే ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం తినే ఆహారంపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో ఉన్న యువకుల ఆహారపు అలవాట్లు గమనించాలని, పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని, వారికి చెడు అలవాట్లు ఏవైనా ఉన్నాయోమో అని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడపాలని, ఆరోగ్యానికి మించి ఆస్తి మనం ఏమి ఇవ్వలేమని, ఆరోగ్యం, చదువు ఇది మాత్రమే మన పిల్లలకు మనమిచ్చే ఆస్తులను కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎస్ఎస్ఎస్ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం రూరల్ ఎంపిడివో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభం

**- ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలనునిర్వహించు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి రక్త హీనత పుట్టుకతో సంక్రమిస్తుందని, వారి చికిత్స కొరకు క్రమం తప్పకుండా వ్యాధి తీవ్రతను బట్టి నెలకు, రెండు రెలలకు, మూడు నెలలకు ఒక్కసారి చొప్పున వారికి రక్తం ఎక్కించి వారిని కాపాడాల్సి ఉంటుందని, ప్రజలందరూ, వైద్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. పేద ప్రజలు, గిరిజనుల సంక్షేమం కొరకు 1800 వ్యాధి నిర్ధారణ కిట్స్ రూ.5లక్షల వ్యయంతో ఐటిసి పిఎస్పిడి సారపాక తరుపున అందించడం పట్ల జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. అదే విధంగా జిల్లాలో తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తుల సంక్షేమం కొరకు రక్తదాన శిభిరాలను నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోఫర్సిస్ పద్దతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ.2000లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ సమకూర్చిన ఐటిసి పిఎస్పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, పి.శ్యామ్ కిరణ్ జనరల్ మేనేజర్, డి. చెంగల్రావులకు ఐఆర్సిఎస్ భద్రాచలం తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, జి.సంజీవరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ సభకు దండుకట్టండి

**-పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి**

**-గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి**

**-రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**భద్రాచలంటౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అద్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే.. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు. అయినా బాధ లేదు. రేపో మాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మి, సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సెక్టార్ అధికారులకు బాధ్యతలు

**ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి**

**శాంతి భద్రతలు సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం**

**సున్నిత ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు**

**వీడియో కాన్ఫరెన్స్లో లో కమిషనర్ సునీల్ దత్**



క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో సెక్టార్ ఆఫీసర్ల బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు, శుక్రవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సెక్టార్ ఇంచార్జ్ పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్ర సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రశాంత వాతావరణంలో ప్రదర్శనలు జరిగే విధంగా సెక్టార్ పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు, ప్రదర్శన నిర్వహించే ప్రాంతాల్లో సెక్టార్ ఆఫీసులో పర్యటించి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, సున్నత ప్రాంతాల్లో ఏడుకొండల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎలాంటి అవార్చన సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు, అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై దక్షి ణ స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలి అన్నారు, సెక్టార్ పోలీసుల ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు ఎప్పుడు ఏ క్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలన్నారు, ప్రధానంగా గ్రామాల్లో ప్రదర్శనలు సదస్సులు నిర్వహించి మాతకు ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే ఆనార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు, కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవటం పాటు ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించి బాధితులకు సరైన న్యాయం జరిగేలా చూడాలన్నారు, ప్రభుత్వ అభివృద్ధి పథకాల భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలను ఇటువంటి ఆటంకాలు శాంతి పాత్రల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో సహకారం అందించాలన్నారు, ఆన్లైన్ బెట్టింగ్ మోసాలు రుణ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిగాను పెంచాలి అన్నారు, ప్రతి అవసరం ఉన్న చోట సీసీ కెమెరా ఏర్పడ కోసం స్థానికులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు, విజిబుల్ పోలీసింగ్ అమలు చేయడం ద్వారా నేరాల నియంత్రణలో ఉంటాయని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాండ్ ఆర్డర్ జి ప్రసాదరావు కూడా పాల్గొన్నారు




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

సంఘసంస్కర్త కులాలు మతాలకు వ్యతిరేకంగా సంఘాన్ని తీర్చిదిద్దర సంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నివాళులు అర్పించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంఘసంస్కర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, రచయిత అనగారిన కులాల ప్రజలకు సమాన హక్కులు పొందెందుకు సత్య సమాజ్ (సత్య అన్వేషకుల) సంఘమును స్థాపించిన సంస్కరణల ఉద్యమాలలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా అన్ని మతాలు మరియు కులాలు ప్రజలు ఈ సంఘంలో భాగంగా కావచ్చు ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసింది అని అనేకమైన గొప్ప మార్పుల దిశగా జ్యోతిరావు పూలే పనిచేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఏఐసీసీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, గిశిదిది సభ్యులు జిల్లా వీతీది సెల్ అద్యక్షులు ,కామేపల్లి పిఎసిఎస్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, షేక్ రషీద్ కార్పొరేటర్లు రాపర్తి శరత్, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ నగర అనుబంధ సంఘ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, గడ్డం వెంకటయ్య, బండి నాగేశ్వరరావు, యాసబోయిన శ్రీశైలం, కాళంగి కనకరాజు, సంపటం నరసింహరావు, కిలారి వెంకటరమణ, షేక్ గౌస్ పాషా, మార్కెట్ ,అద్యక్షులు మహ్మద్ ఫజల్, షేక్ రజీ భాయ్, బొమ్మ ఉదయ్, బలుసు లక్షి మ్మ, ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలె జయంతి వేడుకలు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోమహాత్మా జ్యోతిరావు పూలెజయంతిని శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్, కె. ఉమాదేవి అర్చనా కుమారి, కె. చంద్రశేఖర్ రావు, ఇతర న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతు భారతదేశ సమ సమాజ నిర్మాణం లో సమాజంలో జరుగుతున్న బానిస తత్వాన్ని రూపుమాపి ప్రతి ఒక్కరూ అక్షరాబాషం ద్వారా చదువుకొని విద్యావంతులు గా మారి సమాజానికి ఉపయోగపడాలి అని విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుంది అని అలాగే ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించినారని, తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసినారని, మహాత్మా జ్యోతిరావు పూలె స్ఫూర్తిగా మనందరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి మరియు అభివృద్ధి కోసం కృషి చేసినారు అని., . జ్యోతి రావు పూలె ఆశించిన సమాజాన్ని నిర్మిద్దామని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గద్దల్ దిలిప్ కుమార్, కార్యవర్గం సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంప్రదాయ వైద్యులు వీరభద్రాచారికి అరుదైన గౌరవం

**సాంప్రదాయ పారంపర్య వైద్యానికి అంతర్జాతీయ సదస్సులో దక్కిన అవార్డు**



ఖమ్మం ఏప్రిల్ 11, ప్రభాతవార్త :

ఖమ్మం నగరానికి చెందిన రామడుగు వీరభద్రాచారి కి అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 9, 10, 11 తేదీలలో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో సాంప్రదాయ ఔషధ ఆధునిక పరిజ్ఞాన సహజ ఆరోగ్య రక్షణ సమగ్రత సమ్మేళనము అంతర్జాతీయ సదస్సు బోటనీ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో దేశ విదేశాలకు చెందిన అతిథులు, శాస్త్రవేత్తలు, పలు రాష్ట్రాలు లకు చెందిన ప్రతినిధులు సాంప్రదాయ వైద్యులు, ప్రొఫెసర్లు, పారంపర్య వైద్య మహా సంఘం సభ్యులు పాల్గొన్నారు. 46 సంవత్సరాల వయసు కలిగిన ఓ మహిళా పేషెంట్ కు గత నాలుగు సంవత్సరాలుగా ముక్కునుండి నిరంతరాయంగా ద్రవం కారుతోంది. ఎన్నో ఆసుపత్రులు తిరిగి వైద్యం చేయించుకున్నారు, మూడు సర్జరీలు చేయబడినా ఏ మాత్రం ఉపశమనం లభించలేదు. ఖమ్మం నగరానికి చెందిన సాంప్రదాయ వైద్యులు రామడుగు వీరభద్రాచారి పారంపర్యగానూ, గురు పరంపరగానూ గత నలభై సంవత్సరాల నుండి సాంప్రదాయ వైద్యానుభవం తో ఈ వ్యాధికి పదిరోజుల్లో తొంభై శాతం, ముప్పై రోజుల్లో నూరు శాతం ఉపశమనం కల్పించారు. ఈ అద్భుత వైద్యానికి గుర్తింపుగాను శ్రీ వేంటేశ్వరా విశ్వ విద్యాలయం, తిరుపతిలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో సంప్రదాయ వైద్యానికి ఓవరాల్ అవార్డును అందజేశారు. ఈ అవార్డును ముఖ్య అతిథి ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సిహెచ్. అప్పారావు , గౌరవ అతిథి యూనివర్సిటీ రిజిస్టర్ ఎం భూపతి నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జే కామాక్షమ్మ, బోటనీ డిపార్ట్మెంట్ ఎస్ వి యు , కన్వీనర్లు ప్రొఫెసర్ ఎం నాగలక్షి మ్మ దేవమ్మ, డాక్టర్ కామేశ్వర బద్రి, యు ఎస్ ఏ డాక్టర్ ఎం ఎం కేశవులు చేతుల మీదుగా రామడుగు వీరభద్ర చారి అవార్డును స్వీకరించారు. వీరభద్ర చారిని దేశ విదేశాలకు చెందిన అతిథులు, శాస్త్రవేత్తలు, ప్రశంసించి శాలువా మెమొంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులు డాక్టర్ శ్రీనివాసరావు, ఫారంపర్య వైద్య మహా సంఘం ఏపీ అధ్యక్షులు వైద్య ఎం వేణుగోపాల్ రెడ్డి, సాంప్రదాయ ఎముకల నిపుణులు పుత్తూర్, వైద్య ఎస్ చంద్రశేఖర రాజు, వారంపర్య వైద్య మహా సంఘం తెలంగాణ అధ్యక్షులు వైద్య యత్రి మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త



ఖమ్మం పట్టణం నకు చెందిన న్యాయవాది గురిజాల నాగేంద్ర అనారోగ్యం తో శుక్రవారం మరణించినారు. వారి మృతికిబార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల దిలిప్ కుమార్, కార్యవర్గం, ఐలు, ఐఏఎల్, టిడిపి, బిఆర్ ఎస్, కాంగ్రెస్ న్యాయవాద సంఘాలు వారికి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతి ని తెలియజేశారు.

# ఘనంగా జ్యోతీరావుపూలే జయంతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూల్‌లో మహాత్మాజ్యోతీరావుపూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం కళ్యాణి, వేణు, కృష్ణబాబు, సుకూర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## - బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

మహాత్మా జ్యోతీరావుపూలే జయంతి వేడుకలను మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, నూకారపు రమేష్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, అప్పయ్య, రామారావు, వేర్పుల సురేష్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, బోశెట్టి రవి, గుర్రం సృజన్, రంజిత్, రమేష్, రాజు, ఏశవ్, రాహుల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## - సింగరేణి ఆధ్వర్యంలో

మహాత్మా జ్యోతీరావుపూలే జయంతి వేడుకలను సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు మహాత్మజ్యోతిరావు పూలే

## - విద్యపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## - నిరుపేదలకు అండగా ప్రభుత్వం

## - రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:**



మహనీయులు మహాత్మ జ్యోతిరావుపూలే అని, ప్రగతిభవన్‌ను పూలే భవన్‌గా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యానిదే అని, మహా నీయులను సమ్మరించుకునేందుకే ప్రజా భవన్ నిదర్శనం అని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో రూ.4.30 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు తరగతిగదులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. భూమి ఉన్నంత వరకు ఈ సమాజం కొంత మంది వ్యక్తులను గుర్తుపెట్టు పెట్టుకుటుందని, మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయ సాధనలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధపెట్టిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. దొరల ప్రభుత్వం రూ.8.19లక్షల కోట్లను అప్పు చేసి మనపై భారంపెట్టిందన్నారు. పదే పదే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎందుకు చెప్పుతున్నాను అంటే ఆనాటి ప్రబుద్దులు అంతా కొల్లగొట్టుకుపోయారని అన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సంపన్నులు తినే బియ్యం పేదోళ్లు తినాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకం అమలు చేసిందన్నారు. ప్రతి మండలానికి ఇందిరమ్మ ఇళ్లు మోడల్‌గా ఒక గ్రామానికి ఇచ్చామన్నారు. పినపాక నియోజకవర్గానికి ఇప్పటికే 15 నెలల్లో సుమారు రూ. 30 కోట్లు నిధులను రోడ్లు, స్కూల్స్, కాలేజీల అభివృద్ధి పనులకు ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన అన్నిహామీలు ఇందిరమ్మ ప్రభుత్వం ఖచ్చితంగా అమలుచేస్తుందన్నారు. తొలుత మహాత్మ జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధిపనులు జరుగుతన్నాయని, అవసరమైన నిధులు ప్రభుత్వ ఇవ్వడం జరిగిందన్నారు. మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాని అగ్రభాగాన నిలబెడుతానని అన్నారు. ప్రతి కుటుంభానికి ప్రభుత్వ పథకాలు అందజేయాలనేదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నో రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మండలంలోని పగిడేరు–రామానుజవరం, పగిడేరు గ్రామాల్లో సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించే రెండు హైలెవల్ బ్రిడ్జీలకు శంకుస్థాపనలు చేసి పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, తహసీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో టి. శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, కాటిబోయిన నాగేశ్వరరావు, పోలెబోయిన శ్రీవాణి, బట్టా విజయ్‌గాంధీ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డిపుల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - మణుగూరులో సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట భోజనం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:**



ప్రజా సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ పథకంలో భాగంగా వంకా శివలక్ష్మీ అనే నిరుపేద లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసి మాట్లాడారు. ఇందిరమ్మరాజ్యంలో ప్రజాప్రభుత్వం 15 నెలల అనతికాలంలోనే అద్భుతమైన రీతిలో ప్రజాసంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అందజేస్తుందన్నారు. ప్రతి పథకం ద్వారా ప్రభుత్వం ప్రజాదరణ పొందుతుందన్నారు. సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కుటుంబం ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న గృహజ్యోతి, ఉచితబస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సీడీ, ఇందిరమ్మ ఇల్లు, సన్నబియ్యం వంటి మహోన్నత సంక్షేమ పథకాలను అందుకుంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యమ, తహసీల్దార్ వి. రాఘవరెడ్డి,ఎంపీడీవో టి. శ్రీనివాసరావు,ఎంపీవో పి. వెంకటేశ్వర్లు, డీటీ శివకుమార్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

## - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11 :**



ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎలకతుర్తిలో జరిగే బీఆర్ఎస్‌పార్టీ 25వ రజతోత్సవ బహిరంగసభను జయప్రదం చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, ముఖ్యకార్యకర్తలతో కలిసి సభ ప్రచార ఫోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సభ విజయవంతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పెద్దఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, నూకారపు రమేష్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, అప్పయ్య, రామారావు, వేర్పుల సురేష్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, బోశెట్టి రవి, గుర్రం సృజన్, రంజిత్, రమేష్, రాజు, ఏశవ్, రాహుల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మునగ మొక్కల పెంపకంపై శ్రద్ధ వహించండి

## - కలెక్టర్ జితేష్ వి పాటిల్

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 12:**

మునగ మొక్కల పెంపకంపై అధికారులు రైతులకు అవగాహన కనిపిస్తూ మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పి పటేల్ మండల తాసిల్దార్ అద్దంకి నరేష్ కు సూచించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పర్యటన అనంతరం అయన ఐటిడిఓ పిఓ రాహుల్ కలిసి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలోని రికార్డు రూమును, ఇతర రూములను పరిశీలించారు. మండలంలో గల సమస్యలను, స్థానిక పరిస్థితుల గురించి తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో మైనర్ రిపేర్లు ఉంటే ఎస్టిమేషన్ వేసి పంపాలని తహసీల్దార్ కు సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఆవరణను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సర్వేయర్ నరేష్, యుడిసి శ్రీనివాసరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ



**మణుగూరు, ప్రభాతవార్త :**

మణుగూరు మున్సిపాలిటీ కార్మికులు శుక్రవారం సమ్మె విరమించుకున్నారు. పీఎఫ్, 3నెలల ఏరియర్స్ తక్షణమే ఇస్తామని మున్సిపల్ కమిషనర్ హామీనివ్వడంతో సమ్మె విరమించినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీనివాస్, సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, ప్రసాద్, నాగేశ్వరరావు, దుర్గయ్య, లక్ష్మినారాయణ, రమాదేవి పాల్గొన్నారు.

## పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



దుమ్ముగూడెంలో మిషన్ భగీరథ మోటార్ల మరమ్మత్తు జరుగుతున్నందున పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఉదయం వరకు మరమ్మత్తులు పూర్తవుతాయని, అంతవరకు నీటి సరఫరాకు కలిగే అంతరాయం పట్ల ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఇల్లెందు అర్బన్, ప్రబాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో మహాత్మా జ్యోతిరావ్ ఫులే 198వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జెకె కాలనీలోని సిఇఆర్ క్లబ్ లో ఏరియా జియం వీసం కృష్ణయ్య మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ ను కట్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించారని, పూలే మహిళలు అణగారిన సమాజాలకు విద్యా సమానత్వం కోసం ఎంతో పోరాటం చేశాడన్నారు. పూలే భారతదేశానికి చెందిన ప్రముఖ సామాజిక సంస్కర్త, రచయిత అని, పూలే మహిళలు అందరూ చదువుకోవాలని ఎంతో పోరాటం చేశారని పేర్కొన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి భాయ్ పూలే ని ఉపాధ్యాయురాలుగా నియమించాడని తెలిపారు. వితంతువులకు పునర్వివాహం చేయాలని ఎంతో కృషి చేశాడని, వితంతువులు, గర్భిణీ స్త్రీల కోసం ఆశ్రమాన్ని స్థాపించాడన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు బి. నాగేశ్వరరావు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, ఏజియం (ఐఈడి) గిరిదర్ రావు, జెకె ఓసి ఎస్ఓయం, బీసీ, ఓబీసీ ఇల్లందు ఏరియా అధ్యక్షులు పులి పూర్ణచందర్, బిసి లైజనింగ్ అధికారి నాగ శేషు, బీసీ, ఓబీసీ బ్రాంచ్ సెక్రటరీ యాదగిరి, సెక్రటరీ బి. కోట సాంబయ్య, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నేత కె. రామారావు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పనివేళల్లో మార్పులు వద్దు

### - మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 11 :




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో షిఫ్ట్ సమయాలలో మార్పులు వద్దని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో జరిగిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రవేశపెట్టనున్న పనివేళల్లో మార్పును ఏఐటీయూసీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ పద్ధతిని విరమించుకోకుంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు మల్లెల రామనర్సయ్యా, మేకల ఈశ్వరరావు, బి.సురేందర్, కుమారస్వామి, బంగారు రవి, పాపారావు, రాజేందర్, సుదీప్, జానకీప్రసాద్, ప్రవీణ్, సతీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ ధర పెంపు దుర్మార్గం

ఇల్లందు, అర్బన్. ఏప్రిల్ 11, ప్రభుతవార్త :




వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం దుర్మార్గమని, వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే సారయ్య డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా శుక్రవారం ఇల్లందు పట్టణం లోని పాత బస్టాండ్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కే. సారయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ పై 50 రూపాయలు పెంచి పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెనుబారం వేసిందన్నారు. అంతర్జాతీయ స్థాయి లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్, డీజిల్,పెట్రోల్ ధరలు పెంచడం పేద,మధ్యతరగతి, సామాన్య ప్రజలపై భ్నార మోపడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు . అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు రుణాలను వేల కోట్లలో మాఫీ చేస్తూ, పేద ప్రజల వాడే నిత్యవసర వస్తువులపై ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాని మోడీ 11 సంవత్సరాల కాలంలో వంటగ్యాస్ ధరలు అనేకమార్లు పెంచి మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండా మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు ఇట్లా ప్రజలపై మరింత భారం వేయడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, మాజీ వైస్ చైర్మన్ బాస శీను, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బొప్పిశెట్టి సత్యనారాయణ, తాండ్ర లక్ష్మీనారాయణ, మంచాల వెంకన్న, కే నగేష్, బొల్లి కొమరయ్య, సాంబమూర్తి, రాందాస్, ఎస్ కె. వలి, ఉమర్, నెల్లి కొమరయ్య, యాదగిరి, రాఘువేంద్రరావు,సుశీల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి



గుండాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

ఏప్రిల్ 15న మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో జరుగు ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి,ట్రైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే.ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (ఎం యల్) న్యూడేమోక్రసి మండల కార్యదర్శి అరెం నరేష్ పిలుపునిచ్చారు.. శుక్రవారం మండల కేంద్రం లో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాషన్న నిజాయితీగా పేదప్రజల పక్షపాతిగా కార్మికుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడారని అన్నారు. పాషన్న ది24.9.2020న అమరత్వం పొందారని అన్నారు.కామ్రేడ్ పాషన్న స్మారకార్థం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో కార్మికులు, ప్రజల సహకారాలతో 55 అడుగుల ఎత్తున స్మారక స్థూపాన్ని నిర్మించుకొని ఏప్రిల్ 15న ఆవిష్కరణ చేయడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమెక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పర్శిక రవి, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ, మనాల ఉపెందర్, బానోత్ లాలు, వజ్జ యర్రయ్య, ఈసం సుధాకర్, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కండ్లు ప్రధానమైనవి..

ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



మనిషి జీవితంలో కండ్లు ఎంతో ప్రధానమైనవని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను అన్నారు. జిల్లా ఎస్పి సూచనల మేరకు ఖమ్మం శరత్ మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబసభ్యులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సూచనల పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలను గుర్తించి వారికి ఖమ్మంలోని శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ లో ఆపరేషన్లు చేనునున్నట్లు తెలిపారు. మనిషి కాళ్లు, చేతులు, ఇతర అవయవాలు సమస్యలున్నా ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రధానంగా కండ్లు లేకపోతే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ చూస్తూ, కంప్యూటర్ వద్ద విధులు నిర్వహించడం వల్ల కండ్ల సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి కండ్లపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం డా. శరత్, నరేందర్ లు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం శరత్ మాక్స్ విజన్ వైద్యులను డిఎస్పి, ఇల్లందు సీఐ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, రవీందర్, సబ్ డివిజన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## చెత్త సంచులను పంపిణి చేసిన కమిషనర్..



ఇల్లందుటౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్, కాకతీనగర్ లోని ప్రతి ఇంటికి పొడి, తడి చెత్త కోసం సంచులను మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొడి చెత్తను సంచిలో వేసి వారంలో బుధవారం, శనివారం వార్డుకు వచ్చే మునిసిపల్ వాహనంలో వేయాలని సూచించారు. అదేవిదంగా తడి చెత్తను ప్రతి రోజు మునిసిపల్ వాహనంలో వేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తగా విభజించేందుకు అవగాహన కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, సానిటరీ ఇన్స్పెక్టర్ లాలీయా, జవాన్లు, ఆర్పీలు, టియంసి, సిఓలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే

దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



హైదరాబాద్ ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మండల వాసిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం రాత్రి పరామర్శించారు. దమ్మపేట మండల పరిధిలోని ముష్టిబండ పంచాయతీ వెంకటాద్రిగూడెం గ్రామానికి చెందిన ఎలికే లోకేష్ హైదరాబాద్ ఎస ఆర్‌నగర్‌లో జయంత్రి ఆసుపత్రిలో జ్వరం, కామెర్లు, ఊపిరితిత్తుల సమస్యతో చికిత్స పొందుతుండగా ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఇదే క్రమంలో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని, ఏ ఇబ్బంది ఉన్నా తనకు తెలియజేయాలని అన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి




అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం సామాన్యుడిపై భారం మోపుతూ ఇబ్బడిముబ్బడిగా పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. పెంచిన ధరలను నిరశిస్తూ శుక్రవారం మాస్‌లైన్ ఆధ్వర్యంలో జాతీయ కమిటి పిలుపు మేరకు మండల కేంద్రం అశ్వారావుపేటలోని బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపడం దుర్మార్గమని అన్నారు. పెరిగిన ధరల వల్ల భారత ప్రజానీకం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కుంజ అర్జునరావు, జె శ్రీనివాస్, మహేశ్వరావు, వెంకటేశ్వరావు, పోతురాజు, కంగాల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే 198వ జయంతి

దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే 198వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా అలుపెరుగని ఉద్యమాన్ని నిర్మించిన మహానుభావుడు జ్యోతిరావుపూలే అని అన్నారు. దుర్మార్గమైన వ్యవస్థను మార్చడానికి తన జీవిత పర్యంతం కృషిచేసిన మహానుభావుడు పూలే అని కొని ఆడారు. నిర్లక్ష్యం చేయబడ్డ కులాలు, వర్గాలు తమ కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవడమే పూలేకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ లక్ష్మినారాయణ, కోడూరు కృష్ణ, తంగెళ్ళమూడి రమేష్, బ్రహ్మయ్య, భద్రు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు, పోషకాహారంతోనే ఆరోగ్యకర్త జీవితం

### -సిడిపిఓ ముత్తమ్మ

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి పోషక విలువలతో కూడిన ఆహారం, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారానే



సాధ్యమని సిడిపిఓ ముత్తమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తపేరాయిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. కేంద్రంలో చిరుధాన్యాలతో, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందే పదార్థాల ప్రదర్శన నిర్వహించి అనంతరం అవగాహన ప్రదర్శన జరిపారు. ఈక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని కావున గర్భినీలు, బాలింతలు, చిన్నారులు కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.




## కవిత వ్యాఖ్యలను ఖండించిన జనసేన

దమ్మపేట, ఏజెన్సీ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ ఖండించారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపడతాయనే భయంతో ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ పదవి చేపట్టడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు దురదృష్టకరమని వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు. భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారం చేపట్టడం ఖాయమన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

దమ్మపేట రూరల్ ,ఏప్రిల్ 11ప్రభాతవార్త :



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను స్థానిక గండుగులపల్లి లోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట శాసనసబ్యులు జారే ఆదినారాయణ ముందుగా పూలే చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారు,ఆయన గొప్ప సంఘ సంస్కర్త, విద్యావేత్త 1848లో ఆయన మరియు ఆయన భార్య సావిత్రిబాయి ఫూలే భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారన్నారు.దిగువ కులాల పిల్లల కోసం కూడా పాఠశాలలు ప్రారంభించారు. ఫూలే 1873లో సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి, సామాజిక సమానత్వం కోసం పోరాడారు.వితంతు పునర్వివాహానికి మద్దతు తెలిపారు. బాల్య వివాహాలను వ్యతిరేకించారు. ఆయన "గులాంగిరి" ,"శెత్కార్యచా అసూడ్" వంటి ముఖ్యమైన పుస్తకాలు రచించారని గుర్తుచేశారు.ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా 1888లో "మహాత్మా" అనే బిరుదు పొందారని ,మహాత్మా ఫూలే దళితులు మరియు మహిళల హక్కుల కోసం చేసిన పోరాటం నేటికీ ఆయనే మనందరికీ స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ,బిసి సామాజిక యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

నేడు అనగా శనివారం 132/33కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తులు కారణంగా 33కెవి దమ్మపేట, 33కెవి వినాయకపురం ఫీడర్స్ ఎల్‌సి తీసుకోవడం జరుగుతుందని కావున మద్యాహ్నం 1.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకూ 33కెవి వినాయకపురం ఫీడర్ నందు గల గంగారం, వినాయకపురం, నారాయణపురం సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అశ్వాపురంలో మంత్రి పర్యట

### - 2 కోట్ల 55 లక్షల ఖర్చుతో బీటీ రోడ్లకి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 11:

శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పినపాక నియోజకవర్గ పర్యటనలో భాగంగా అశ్వాపురం మండలంలోని బిజీ కొత్తూరు,జగ్గారం గ్రామాలలో రెండు కోట్ల యాభైఐదు లక్షల రూపాయల అంచన వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రానున్న కొద్దిరోజుల్లో తెలంగాణ రాష్టం లోని ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాల నిరుద్యోగ యువత కు సంబంధిత కార్పొరేషన్ ల సబ్సిడీ పై రుణాలు ఐదు లక్షల మందికి జూన్ నెలలో అందజేయడం జరుగుతుంది అని అన్నారు.త్వరలో తెలంగాణ రాష్టం లో గ్రామగ్రామాన ఇందిరమ్మా ఇల్లులు కట్టించడం జరుతుంది అని, ప్రతీ పేదవాడు ముడుపుటల కడుపునిండా తినడానికి సన్నబియ్యం పంపిణి చేయడం జరుగుతుంది అని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్టం లో అనేక సంక్షేమ పథకాలు



అందచేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ , భద్రాచలం ఐటిడిఎ పి ఓ రాహుల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు, బొల్లోజు అయోధ్య, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షలపై రైతులు అవగాహన అలవర్చుకోవాలి

**- కామేపల్లి ఏ వో బి.తారా దేవి**

**కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల పరిధి లోని పొన్నెకల్లు,గోవింద్రాల, ముచ్చర్ల,కొమ్మినేపల్లి, కెప్టెన్ బంజర గ్రామాలలో రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి మట్టి నమూనా ల సేకరణ, భూసార పరీక్షల పై శుక్రవారం అవగాహన కల్పించారు.



**- భూసార పరీక్ష ఎందుకు చేయించుకోవాలి?**

భూమిలో అనగా మృత్తిక లో ని భౌతిక, రసాయనిక పరిస్థి తులను విశ్లేషణ చేసుకుని పం టకు మోతాదు ప్రకారం ఎరు వులు వాడకం కొరకు భూసార పరీక్ష చేయించుకోవాలి.

**మట్టి నమూనాలు చేయు విధానం:**

పొలంలో "వి "ఆకారంలో 15 సెంటీమీటర్లు వరకు పారతో గుంత తీసి అందులో పైపొర నుంచి కింద వరకు ఒక ప్రక్కగా సేకరించాలి. ఇలా సేకరించిన మట్టిలో రాళ్లు పంట మొదళ్ళు లేకుండా చూసుకోవాలి. ఈ విధంగా ఎకరం విస్తీర్ణంలో ఎని మిది నుంచి పది చోట్ల సేకరిం చిన మట్టిని ఒక దగ్గర చేర్చి బాగా కలిపి నాలుగు భాగాలు గా చేయాలి. అందులో ఎదుటి భాగాలను తీసుకుని ,మిగతా భాగాలు తీసివేయాలి.ఈ విధంగా చతుర్విధ విభజన పద్ధతిని అనుసరించి అరకిలో మట్టి వచ్చే వరకు చేయాలి. మట్టి సేకరణకు, ఆరబెట్టి నమూనా తయారు చేయు టకు రసాయనిక సేంద్రియ ఎరువుల సంచులు వాడరాదు .శుభ్రమైన ప్లాస్టిక్ సీట్లను మాత్రమే వాడాలి.

– మట్టి సేకరణకు కొరకు మట్టిని సేకరించి సమయంలో ఈ క్రింద తెలుపబడిన ప్రదేశాలలో న మూనాలు సేకరించి రాదు. గట్ల దగ్గరలో, పంట కాలువల దగ్గరలో మట్టిని తీసుకోరాదు. చెట్ల కింద పొలం భాగం నుంచి చెట్టు కింద ఉన్న మట్టిని తీయ రాదు.ఎరువులు కుప్పలుగా వే సిన దగ్గర అనగా పశువుల పేడ ,కంపోస్టు ,వర్మి కంపోస్టు, పచ్చి రొట్ట ఎరువులు ఇలా కుప్పలుగా వేసిన చోట నమూనాని సేకరించరాదు. ఎప్పుడు నీరు నిలబడే పల్లపు ప్రాంతాల లో మట్టిని సేకరించి రాదు.

– నమూనా సేకరణలో మెళకు వలు: పొలంలో వాళ్ళు ఎక్కువగా ఉన్నప్పుడు దాని ఎత్తుపల్లాలు ప్రాంతాలను వే రుగా విభజించి మట్టి నమూ నాలను సేకరించుకోవాలి. పొలంలో అక్కడక్కడ చౌడు ప్రాంతంగా చౌడు ఉన్నట్లయితే అక్కడ ప్రత్యేకంగా నమూనా ను తీసి వేరుగా పరీక్ష కొరకు పంపించాలి.పండ్లతోటలకు అనువైన నేలలను గుర్తించి వా టి పరీక్ష కొరకు పంటను బట్టి మూడు నుంచి ఆరు అడుగు లు అనగా ఒకటి నుంచి రెండు మీటర్ల లోతు ప్రతి అడుగు కొం త మట్టిని సేకరించి భూసార పరీక్షకు పంపాలి.

– నమూనాలు సేకరించిన తర్వాత నీడలో గాలికి ఆర బెట్టి తరువాత మంచి ప్లాస్టిక్ కవర్లో కానీ గుడ్డ సంచులు నిం పి తమకు దగ్గరలో ఉన్న రైతు కు సమాచారాన్ని అందజేయా లి. రైతు యొక్క పేరు ,సర్వే నెంబరు ,గ్రామం ,మండలం వంటి సమాచారాన్ని ఈ మట్టి నమూనా వెంట జతపరచి ల్యాబ్లో పరీక్ష కొరకు ఇవ్వాలని ఏవో తారా దేవి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి రైతులను చైతన్య పరిచారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జీ.ఉష,పి.వేదిత, బి.శ్రీ కన్య,బి.జగదీశ్వర్ , ఏ.ర వి కుమార్,జి.దీపక్ రెడ్డి , రై తులు గింజల నరసింహారెడ్డి , వల్లభ నేని అశోక్ , గింజల దామోదర్ రెడ్డి ,మాలోత్ బావ్ సింగ్, బానోత్ రవి, గోపి, హ ట్కర్ సక్రం, హట్కర్ శంకర్, దీప్లా, దేవా, భీమ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అగ్రగామిలో బిఆర్ఎస్ కీలకపాత్ర

**- ప్రజా అవసరాల మేరకు ఎన్నో సంక్షేమ పథకాలు**

**- మాయ మాటల ప్రభుత్వానికి చరమగీతం రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**- నియోజకవర్గ ఇన్చార్జ్ వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్**

**కారేపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త 10 :**



సంవత్స రాల బి ఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజల సామాజిక అవసరాలకు అనుగుణంగా ఎన్నో పథకాలు అమలు చేయడంతో నేడు తెలంగాణ రాష్ట్రం అగ్రగామిలో ఉందని బి ఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర వహించిందని వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ అన్నారు. కారేపల్లి లో వై ఎస్ ఎన్ గార్డెన్ యందు శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బి ఆర్ఎస్ రజతోత్స వ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి రంగాన్ని ప్రక్షాళన రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడిందన్నారు. రాష్ట్రంలో 65లక్షలకు పైగా పార్టీ సభ్యత్వాలున్న ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అన్నారు. పార్టీ ఆవిర్భావ సభ కు సింగరేణి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలించేందుకు సిద్ధం కావాలని సూచించారు. నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి సగం కార్యక్రమాలే నిర్వహిస్తుందని విమర్శించారు. నేటి వరకు రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ జరగలేదని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఇంతవరకు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. వైరా నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని,నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బీఆర్ఎస్కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. బహిరంగ సభకు తరలి వెళ్లే పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక నాయకులను కోరారు.. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు రాబోయే మూడున్నర ఏళ్లలో చేపట్టాల్సి న పార్టీ కార్యక్రమాల గురించి ఈ రజితోత్స వ సభలో పార్టీ అధ్యక్షులు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు..అధికార వ్యామోహం కాకుండా అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అందించిన సుపరిపాలన విషయాన్ని ప్రజలు ఏనాటికి మరిచిపోరన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్,మాజీ రైతు బంధు వైరా నియోజకవర్గ కన్వీనర్ హనుమకొండ రమేష్,బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్,ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు, జడల వసంత,సోమందుల నాగరాజు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నాయకులు జరపల హచ్చు నాయక్ అజ్మీర నాగేశ్వరరావు పెర్ని వెంకటేశ్వర్లు, దొంకెన రవి మణికొండ నాగేశ్వరరావు, జాటోత్ వీరియానాయక్, రాములు,ధారావత్ వికాస్,రాజేష్,తెలగుర్ల రామారావు,జుంకీలాల్, భూక్యచందు నాయక్,బుల్లి అప్పారావు,హరీష్, నరేన్,తాత వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అష్ణగుర్తిలో పర్యటించిన వ్యవసాయ అధికారులు

**- వరి విత్తన ప్రదర్శన పరిశీలన**

**వైరారూరల్,ఏప్రిల్11,ప్రభాతవార్త:**



వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో శుక్రవారం జాతీయ ఆహార భద్రతా పథకం కార్యక్రమంలో భాగంగా అందజేసిన వరి కేఎన్ఎం1638 రకం విత్తన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి కెఎన్ఎం1638 సాగు చేసిన రైతులకు ఈ రకం యొక్క సాగు మెళకువలను, వారి అనుభవాలను రైతులు తెలిపారు. కెఎన్ఎం 1638 అనేది సన్నరకం విత్తనం, స్వల్పకాలిక రకం 120 రోజులు అగ్గితెగులు, ఉల్లికోడును సమర్ధవంతంగా తట్టుకుంటుంది. దోమపోటును కూడా కొంతవరకు తట్టుకుంటుంది. ఈ రకం సాగు చేసిన రైతులు వారికి ఈ రకంలో పురుగు గాని, తెగులు గాని ఆశించలేదని, పంట మంచి ఎత్తుతో అధిక దుబ్బులతో కంకులు బాగా ఏర్పడ్డాయని తెలియజేశారు. వారు ఈ పంటలో 30-35 బస్తాల దిగుబడి ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయ అధికారి డి.పుల్లయ్య, ఏడిఏ టెక్నికల్ వాసవిరాణి, ఏడిఏ వైరా కరుణశ్రీ, ఏవో టెక్నికల్ ప్రత్యూష, పవన్, మండల వ్యవసాయ అధికారి మయాన మంజుఖాన్, రైతులు వెంపటి నాగేశ్వరరావు, శ్రీరామనేని వెంకటేశ్వరరావు, ఇటుకల మురళి, కొణిదెన కోటేశ్వరరావు, ఏఈవోలు పొరపాటి వాసంతి, సైదులు, వెంకటవీరయ్య తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## లక్ష్మీసాహితిని అభినందించిన మంత్రి పొంగులేటి

**వైరా,ఏప్రిల్11,ప్రభాతవార్త:**



తెలంగాణ రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం వైరాలో గ్రూప్ వన్ ర్యాంకర్ సంగెపు లక్ష్మిసాహితిని అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మిసాహితిని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, గుమ్మడిదల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ ఎంటర్ ప్రైజస్‌ను ప్రారంభించిన ముళ్ళపాటి

**వైరా,ఏప్రిల్11,ప్రభాతవార్త:**



వైరాలో టెలిఫోన్ ఎక్స్చేంజ్ ప్రక్కన మెయిన్ రోడ్డు నందు కుసుమ ఎంటర్ ప్రైజస్‌ను వైరా మున్సిపాలిఈ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించి వారి వ్యాపారం దినాదినాభివృద్ధి చెందాలని వారి వ్యాపారం మూడు పూజలు ఆరుకాయలుగా వర్ధిల్లాలని కొనియాడారు. అలాగే కుసుమ ఎంటర్‌ప్రైజస్ ప్రొప్రైటర్ తేజావత్ ఆదినారాయణను అభినందించారు. వీరితో పాటు ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగి తేజావత్ నాగేశ్వరరావు, బికియా, తేజావత్ రాజా, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం చేయండి

**వైరా,ఏప్రిల్11,ప్రభాతవార్త:**

ఈ నెల27న వరంగల్‌లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్స వ మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని బిఆర్ఎస్ వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపిపి, మాజీ దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు అన్నారు. పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి అధ్యక్షతన శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో వార్డుకు సుమారు పది మంది చొప్పున మహాసభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ విజయవంతం చేసేందుకు ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపాల్ మాజీ కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, మాదినేని ప్రసాద్, దొంతెబోయిన గోపి, దొంతబోయిన వెంకటేశ్వర్లు, ఏదునూరి శ్రీను, ఆదూరి ప్రేమ్, బానోతు సక్కుబాయి, మడుపల్లి కృష్ణ, కారుకొండ బోస్, నల్లగొండ నాని, మాచర్ల శంకర్, దొంతెబోయిన చింతయ్య, బానోతు వీరన్న, తీన్నరు కిషోర్, ఓర్సు రవి , రాజుభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సన్న బియ్యం పథకం...

### - గిరిజనుడి ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు..

సత్తుపల్లి ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోగాత్మకంగా రేషన్ దుకాణాల్లో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేదఇంటి కుటుంబాలకు వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్ లో ఆదివాసి సోదరుడు గంట విష్ణు నివాసంలో రేషన్ సన్న బియ్యం తో వండిన వంటకాలను ఎమ్మెల్యే దంపతులు శుక్రవారం భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో రేషన్ షాపులో అమలు చేయలేనటువంటి సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ చరిత్రలో ఈ పథకాన్ని అమలు చేసి చరిత్ర కెక్కారని వారన్నారు. గతంలో పాలకులు రేషన్ షాపులలో దొడ్డు బియ్యం ఇచ్చేవారని ఆ బియ్యాన్ని అమ్ముకునే వారే తప్ప ఒక్కళ్ళు తిన్న పాపాన పోలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యాన్ని సంతోషంగా పేద కుటుంబాలు వంట చేసుకొని భోజనం చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. పేద కుటుంబాల వారు సైతం రేషన్ షాపులో ఇస్తున్న బియ్యాన్ని ఒక గింజ కూడా బయట అమ్ముకోకుండా సంతోషంగా అందరం వండుకొని తింటున్నామని గిరిజన కుటుంబాల వారు ఎమ్మెల్యే దంపతులకు వివరించారు. విలువైన చక్కటి సన్న బియ్యం మాకు ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఆదివాసి గిరిజనులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు కమల్ పాషా పూచి గోవర్ధన్ పూసి యశోద దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మా వతి జ్యోతి నాగులు మీరా కొల్లి నరసింహారావు వీరాస్వామి జొన్నలగడ్డ కృష్ణ వంశీ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## 27న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ

### - బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాలి

కల్లూరు ఏప్రిల్11(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఒక పండుగలా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ పరిధిలోని డి ఎన్ పి పంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మండల పట్టణ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ వరంగల్లో జరుగు బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ నుండి వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. వరంగల్ బిఆర్ఎస్ పార్టీ సభకు 10 లక్షల మంది జనం తరలి రావడం ఖాయమన్నారు. కెసిఆర్ పేరును చెరిపేయడం ఎవరి తరం కాదని, కెసిఆర్ తెలంగాణ చరిత్రలో మరో బాపూజీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోమాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు,మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు,మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామరావు, కాటం నేని వెంకటేశ్వర రావు,మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్,అంకిరెడ్డి వెంకట రెడ్డి,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపిని ఆదరిస్తున్న ప్రజలు...

### - పార్టీపార్లమెంట్ కన్వీనర్ నంబూరి

సత్తుపల్లి ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :



కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆ పార్టీపై ఆకర్షితులవుతున్నారని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. సత్తుపల్లి మండలం లోని బేతపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ మరియు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సత్తుపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు కలిసి జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు కేంద్ర ప్రభుత్వం ప్రజలకుచేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రోజా రాణి శివరాం శ్రీనివాస్ హరిబాబు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, మండల ప్రధాన కార్యదర్శి శాలి శివకృష్ణ,సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ జిల్లా మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్, బీజేవైఎంనాయకులు పాలనాగ సురేంద్ర రెడ్డి, వసంతరావు, మెరుగు శేషగిరి రావు, శివ యాదవ్,కార్తీక్ యాదవ్, అనూష, శిరీ షా, స్రవంతి, వెంకటేశ్వరావు పాల్గొన్నారు. అనంతరం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రహమతుల్లా మరియు ఉడతనేని విశ్వేశ్వరరావును సన్మానించడం జరిగింది.

## మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కల్లూరు అయ్యప్ప భక్త బృందం

కల్లూరు, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త):



కల్లూరు పట్టణంలో కనకగిరి శివాలయం వద్ద హరిహర సుత అయ్యప్ప స్వామి జన్మదిన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కే రాధాకృష్ణ నాయక్ గురుస్వామి ఆశీస్సులతో మల్లాది బసవయ్య గురుస్వామి, అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షుడు కాటేపల్లి రజనీకాంత్ ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారంతో ఉదయం అభిషేకం పూజా కార్యక్రమలు, మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం స్వామి ఊరేగింపు, మంగళ వాయిద్యాలతో కోలాట బృందంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పసుమర్తి చంద్రావు, లక్కినేని రఘు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కల్లూరు పట్టణ ప్రజలు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, మాజీ జడ్పిటిసి లక్కినేని రఘు, హరిహర సుత అయ్యప్ప భక్త బృందం, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పాలనలోని రైతులు అభివృద్ధి

### - ధాన్యం కొనుగోలు కేంద్రంలో డాక్టర్ మట్ట

సత్తుపల్లి ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :



కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ అన్నారు. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు ఆధ్వర్యంలో డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వము చేయలేనటువంటి సన్నబియ్యం కింటా కు 500 రూపాయలు బోనస్ కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా ఈ కొనుగోలు కేంద్రంలోనికి తీసుకొచ్చి ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ కూడా పొందాలని రైతులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఏవో శ్రీనివాసరావు ఐకెపి సెంటర్ ఇన్చార్జి గోలి రాజేశ్వరి గ్రామ ప్రముఖులు నరుకుల్ల అప్పారావు ఉడత నేని అప్పారావు ఈశ్వర్ రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

## పోషణ్ పక్వాడ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించండి..

### - ఐసిడిఎస్ పిఓ కనకదుర్గ

సత్తుపల్లి ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :



ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి అంగనవాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ పక్షం రోజులు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రాజెక్టు అధికారిని యన్ కనకదుర్గ టీచర్లకు సూచించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి పేట 6, ఏంసూరు రోడ్డు అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి ఎన్ కనకదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లుల ఉద్దేశించి కనకదుర్గ మాట్లాడుతూ, 1000,ల ప్రాముఖ్యత రెండు సంవత్సరముల లోపు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , పోషకాహార లోపం ఏ గ్రామంలోనూ ఏ ఇంటిలోనూ ఉండకూడదని దానికోసమే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ లో వారం రోజులు మార్చిలో 15 రోజులు ఈ పోషణ పక్కవాడ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి తల్లి కుటుంబ సభ్యులు ప్రతినెల అంగన్వాడీ కేంద్రానికి ఒకటవ తారీఖున తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తులు జబ్బ కొలతలు తీయించుకొని పిల్లల పోషణస్థితి తెలుసుకోవాలని ప్రతి గర్భిణీ బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోని భోజనం చేయాలని సీడీపీఓ కనకదుర్గ ఈ సమావేశంలో వివరించటం జరిగింది. ఎప్పుడైతే గర్భిణీ మంచి ఆహారం తీసుకుంటుందో ఆ తల్లి ఆరోగ్యంతో పాటు బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంటుందన ప్రతి బిడ్డ మంచి బరువుతో జన్మిస్తాడని సిడిపిఓ తల్లులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ సూపర్వైజర్ రజిని అంగన్వాడీ టీచర్లు విజయమ్మ, వెంకటమ్మ, సత్యవతి ఎస్.కె ఫాతిమా బి తల్లులు హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపియం కార్యాలయం నందు విలేకరులతో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్పాలిన్ పట్టాలు, గన్ని బ్యాగులు, మంచినీరు వంటి సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. ప్రస్తుతం అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన పట్టాలు సరిపడ లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కాంటాలు వేసిన బస్తాలను సకాలంలో రవాణా చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. కాంటాలు వేసిన బస్తాలను 24 గంటల లోపు సంబంధిత మిల్లులకు రవాణా చేయాలని, అవసరమైన గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాలు పేరుతో మిల్లర్లు తరుగు తీస్తూ



కోతలు పెడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన వెంటనే కాంటాలలో జాప్యం చేయకుండా సకాలంలో పూర్తిచేసి రైస్ మిల్లులకు రవాణా చేయాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో బిల్లులు చెల్లించాలని, క్వింటాకు 500 రూపాయల బోనస్ ను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, కట్టేకోల వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావ్‌పూలే జయంతి వేడుకలు





**నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్తః**

ప్రముఖ సంఘ సంస్కర్త, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావ్‌పూలే 98వ జయంతి వేడుకలు శుక్రవారం గువ్వలగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో కాంగ్రేస్ పార్టీ, బిజేపి పార్టీ, బిసి సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. గువ్వలగూడెం గ్రామం నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావ్‌పూలే చిత్రపటంకు ఆపార్టీ నాయకులు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, మైసా శంకర్, దోసపాటి చంద్రశేఖర్, జంగం లక్ష్మీనారాయణ, ఆర్.బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, ఎస్‌కే.సుభాన్‌మియా, కైలాసపు వెంకటేష్, మీసా నాగేశ్వరరావు, చిట్టెంశెట్టి వెంకటేష్, ఎస్‌కే.మధార్‌సాహెబ్, ఎస్‌కే.ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.అలాగే, నేలకొండపల్లి నందు బిజేపి పార్టీ కార్యాలయం నందు మహాత్మా జ్యోతిరావ్‌పూలే చిత్రపటంకు మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా, మండల నాయకులు మన్నె కృష్ణారావు, భవనాసి దుర్గారావు, షేక్.షరీఫుద్దీన్, సయ్యద్ మొహినుద్దీన్, బాజా రామకృష్ణ, మన్నె రాధాకృష్ణ, ఎలిగేటి గిరి, ఎలిగేటి వెంకటేష్, కందరబోయిన గోపి, తోగాటి నాగాచారీ, రమేష్, కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు మహాత్మా జ్యోతిరావ్‌పూలే చిత్రపటంకు బిసి సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు, బిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి కాసాని నాగేశ్వరరావు, మండల రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు తెలగొర్ల చినలింగస్వామి, మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు మాదాసు ఆదాం, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు



వడ్లమూడి వెంకటేశ్వర్లు, గుడిపాటి ముక్కంటి, పొట్టపింజర బాలస్వామి, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

**- ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్తః**

ఈ నెల 13వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాయం) నందు అమరజీవి నూతక్కి గంగాధరరావు (ఎన్‌జిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న 28వ నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్, కంటి సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలను అందించనున్నారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్, ఎంబిబిఎస్ వైద్యులు డాక్టర్ కురెల్లి పవన్‌కళ్యాణ్ రోగులకు వైద్య సేవలను అందిస్తారని ఆయన చెప్పారు. రోగులు షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రిపోర్టులు తీసుకుని వైద్య శిభిరంకు రావాలన్నారు. బిపి, షుగర్ వ్యాధి రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుంచి ఉదయం 10గంటల వరకు మాత్రమే



ఉచిత వైద్య శిభిరం జరుగుతుందని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింతగా అందుబాటులోకి తీసుకు రావాలనే సేవా దృక్పదంతో నెల నెల వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంను గత 27 నెలలుగా కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరంను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. మరింత సమాచారం కోసం ఈ క్రింది సెల్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581 లను సంప్రదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కమిటి నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, రచ్చ నర్సింహారావు, బెల్లం లక్ష్మీ, పగిడికత్తుల నాగేశ్వరరావు, వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




# పూలే మార్గం అనుసరణీయం..



**కూసుమంచి, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాఫూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పలువురు మండల నాయకులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు ఆశాదీపంలా సంఘ సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. బాలికల విద్య కోసం 1948 లో పూణేలో మొదటి స్కూల్ స్థాపించారన్నారు. కూసుమంచిలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, రేలా వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఫూలే జయంతి పురస్కరించుకుని దళిత బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్, బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇన్ చార్జ్ పోశం నాగార్జున ఫూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఫూలే సామాజిక కట్టుబాట్లను ఎదిరించి, కుల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. ఈ తరానికి జ్యోతిబా ఫూలే ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు మొహమ్మద్ రఫీ, చెన్నా మోహన్ రావు, బారి వీరభద్రం, గుండా లింగారెడ్డి, బెల్లంకొండ శరత్, గోవింద యల్లయ్య, పుల్లయ్య, సైదానాయక్, అధికారులు, లీడర్లు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను దోచుకొని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం..

**- సీపీఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం**

**కూసుమంచి, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :**

కూసుమంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ. 50 పెంచి ప్రజలపై రూ .3700 కోట్ల భారం వేసిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని యడవల్లి పద్మారెడ్డి భవనం నుండి చౌరస్తా వరకు పార్టీ ఆధ్వర్యంలో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంపుతో పాటు పెట్రోల్ ఉత్పత్తులపై ప్రత్యేక సర్ చార్జీల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి ఆ సొమ్మును కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానం ప్రజలకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మత రావు మాట్లాడుతూ..నిత్యవసర సరుకు ధరలతో పాటు, గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత అడ్డగోలుగా రేట్లు పెంచుతూ ప్రజల కష్టాల్ని కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెడుతున్నాడని ఆయన విమర్శించారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

**- ఎర్ర శ్రీకాంత్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: బండి రమేష్**

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ జాతీయ మహాసభలు జరుగుతున్న ప్రాంగణంలో తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో చనిపోవడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు పార్టీకి తీరని నష్టం అని ఆయన లేకున్నా ఆయన ఆశలను ముందుకు తీసుకెళ్లటం మన తక్షణ కర్తవ్యం అని బండి రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, తాళ్ళూరి వెంకటేశ్వరరావు, మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు వెంగళరావు, జువ్వాజి శీను, చీర్ల రాధాకృష్ణ, వెంకటయ్య, డాక్టర్ బాబురావు, చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలె అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయం




పాల్వంచ టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: మహాత్మ జ్యోతిరావు పూలె అనుసరించిన మార్గం ఆందరికీ ఆచరణీయమని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. ఈ రోజు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పూలే త్యాగాలను, వారు సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటం గా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకం గా పోరాడిన సంఘసంస్కర్త పూలే బావితరాలకు మార్గదర్శకుడని, సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు ను కాంక్షించే వారందరికీ స్ఫూర్తి గా నిలుస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందన్నారు. మహాత్మ జ్యోతి పూలే జయంతి ని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని, పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నూకల రంగారావు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్, భువన సుందర్ రెడ్డి, నల్లమల సత్యం, కాంగ్రెస్ లీగి సెల్ జిల్లా కార్యదర్శి దేవీలాల్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు తీవి చారి, రూరల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, పట్టణ కాంగ్రెస్ లీది సెల్ అధ్యక్షులు పెంకి శ్రీను, సేవాలాల్, సుందర్ రావు, శనగ రాంచందర్, ఉపేందర్, లింగ్యా నాయక్ సుమన్ నాయక్, వేమా రాంబాబు, రఫీ, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి షేక్ షఫీ, మస్నా శ్రీను, పట్టణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్, తరుణ్, సన్నీ, మహిళా కాంగ్రెస్ నాయకులు మురారి పద్మ, నందిని తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజలకు పూలే చేసిన సేవలు అమోఘం



పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: పేద బడుగు, బలహీన వర్గాల ప్రజల బాగోగులే ధ్యేయంగా పూలే జీవనం సాగించారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించి, శుక్రవారం స్థానిక అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి కొత్వాల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పూలే మహిళల హక్కుల కోసం వారి విద్యా అవకాశాలు కోసం నిరంతరం శ్రమించారన్నారు. సమాజంలో కులవివక్ష, అంటరానితనంపై పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కనగాల నారాయణరావు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దేవీలాల్, వాసుమల్ల సుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ, షేక్ చాంద్ పాషా, షేక్ బాషా, కటుకూరి శేఖర్, బండి నాగరాజు, బండి అంబేద్కర్, గుర్రం లక్ష్మణ్, షేక్ షఫీ, ని నాగరాజు, షేక్ కాసిం, సూర్యకిరణ్, డప్పు రాము పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకం పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం



పాల్వంచ, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇటీవల ప్రారంభమైన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం కొత్వాలతో పాటు గ్రామ స్తులు సన్నబియ్యం లబ్ధిదారుని ఇంటిలో సహా పంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం భేషుగ్గా వుందనీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదా రులు కృతజ్ఞతలు తెలిపారు. కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులను గ్రామ స్తులు సన్మానిం చారు. తమకు అతిధ్యమిచ్చిన కామాచారి దంపతు లను కొత్వాల సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ళిగితి మెంబర్ బాదర్ల జోషి, బానోత్ అనిత, గంధం నరసింహారావు, వై. వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, బ్రహ్మాచారి, కామాచారి, బండి ఉదయ్, కుమార్, షేక్ బాషా, డప్పు రాము, కవిత, సరోజిని, రాములమ్మ, జలందర్, కుమార్ పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలు







భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 30వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభమైన వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం శ్రీస్వామి వారి సన్నిధిలో వసంతోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. దేవస్థాన సిబ్బంది, భక్తులు వసంతాలు (రంగు లు) చల్లుకుని ఆనందంగా ఉత్స వాన్ని నిర్వహిం చారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మూలవరుల నుంచి ఉత్స వమూర్తులలోనికి శ్రీస్వామివారిని, అమ్మవారిని ఆవాహనం చేసి ప్రత్యేక పల్లకీలో ఆశీనులను చేశారు. వేదపండితులు వేద మంత్రాలు, మంగళవాయి ద్యాలు, భక్తుల జయజయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి వసంతోత్స వ క్రతువును కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని సూర్యప్రభ వాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవ నిర్వహించారు. వేదపండితులు వేదపారాయణలు పఠించారు. అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారు గజవాహనంపై ఆశీనులు అయ్యి తిరువీధి సేవ ద్వారా భక్తుల మధ్యకు వెళ్ళారు. గజవాహనంపై ఆశీనులు అయిన స్వామి వారికి భక్తులు కొబ్బరికాయలు, హారతులు ఇచ్చి నీరాజనం పలికారు. కాగా నేటితో శ్రీస్వామి వారి బ్రహ్మోత్స వాలు ముగియనున్నాయి.

# కేటీపీఎస్ లో పూలే జయంతి




పాల్వంచ టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: పాల్వంచలోని కేటీపీఎస్ 5,6దశల ఎంసీఆర్ హాల్‌లో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ప్రసంగిస్తూ.... మహాత్మా జ్యోతిరావ్ ఫూలే సాధారణ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టానష్టాలను భరించి కుల నిర్మూలన, అంటరానితనం, అవిద్య మొదలగు సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అలాగే మహిళల కొరకు భారత దేశంలోనే మొదటి పాఠశాలను ఏర్పాటుచేసి స్త్రీ విద్యను ప్రోత్స హించిన గొప్ప దార్షనికుడని కొనియాడటం జరిగినదని, అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే మనం ఫూలే గారికి ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు సత్యనారాయణ, కృష్ణ, మోక్షవీర్, రామారావులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజేపి నాయకులు



తల్లాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: తల్లాడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా బిజేపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా మధుసూధన్‌రెడ్డి, నంబూరి రామలింగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం పేరుతో కొర్రిలు చూపుతూ కాటాలు వేయడం లేదని వారు తహశీల్దార్ వి. సురేష్ కుమార్, సీఈఓ నాగబాబుతో ఫోన్‌లో సంప్రదించారు. అన్ని రకాల ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వర్షాబావ పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడుతుండగా కొర్రీలు పెట్టి రైతుల ధాన్యాన్ని కాట వేయడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్, అంజనపు సుబ్బారావు, చల్లా నాగులు, ఆపద వెంకట రామారావు, తేజావత్ బాలాజీ, గాదె కృష్ణారావు, పులి వెంకటేశ్వరరావు, పెరికి కిరణ్, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, సమ్మెట రాంబాబు, రాయల రమేష్, బుద్దగిరి రామారావు, సంగీతం సాయిచంద్, వేము అశోక్ పాల్గొన్నారు.

# రికార్డులు పరిశీలించిన తహశీల్దార్



తల్లాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగం బంజర్‌లోగల శ్రీ వెంకట సాయి రాఘవ రైస్ మిల్లులో రికార్డులను శుక్రవారం తహశీల్దార్ వి. సురేష్ కుమార్ తనిఖీ చేశారు. ఖరీఫ్‌లో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని ఎంత మంది నుండి కొనుగోలు చేశారు.. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ వెంట ఏపిఎం అశోకరాణి, సిసి కొమ్మినేని సుభద్ర పాల్గొన్నారు.

## ఉప్పుసాక లో బీజేపీ గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం

బూర్గంపహాడ్ ,ఏప్రియల్ 12,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచన మేరకు బానోత్ వెంకట్, భూక్య వెంకటేశ్వర రావ్ లఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉప్పుసాక గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కలవడం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పుసాక గ్రామ ప్రోగ్రాం ఇంచార్జ్ బానోత్ వెంకట్ మాట్లాడుతూ ప్రజలు బీజేపీ పట్ల విశ్వాసం తో వున్నారని రాబోయేది బీజేపీ ప్రభుత్వం అని ప్రజలు విశ్వశిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కొట్టె శ్రీను, అఖిల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు బాధిత గ్రామాలకు న్యాయం చేయండి

### -మంత్రికి వినతి పత్రం అందించిన స్థానికులు

బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా బూర్గంపహాడ్ విచ్చేసిన సందర్భంగా గోదావరి ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని బూర్గంపహాడ్ వైపు గోదావరి సరిహద్దు ప్రాంతంలో కరకట్టలు నిర్మించాలని కే.వి రమణ , భూపల్లి నరసింహారావు, గూడూరి వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. బూర్గంపహాడ్ మండలంలో ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గోదావరి ముంపు తీవ్రత పెరిగిందని వర్షం పడుతుందంటే రైతులు రైతు కూలీలు వ్యాపారస్తులు సాధారణ ప్రజానీకం వరద భయంతో గజగజ వనికే పరిస్థితి దాపురించిందని విచారం వ్యక్తం చేశారు . గోదావరి ముంపు తీవ్రత నుండి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతూ గతంలో రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి ముంపు బాధిత ప్రాంత ప్రజలకు సమగ్ర పరిహారం పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పి పి ఏ )నుండి ఇప్పించాలని , ఎత్తైన ప్రాంతాలలో పక్కా గృహాలు నిర్మించి తద్వారా శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ తో బూర్గంపాడు మండల కేంద్రంలో 2022 ఆగస్టు 19 నుండి 53 రోజులు కుల మతాలు రాజకీయా పార్టీలకతీతంగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందని మంత్రికి వివరిస్తూ ఆ సందర్భంలో తమరు దీక్షా శిబిరాన్ని సందర్శించి మీకు అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడి బాధితులకు పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కావున న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది . అదేవిధంగా మండలంలో గోదావరి సరిహద్దు ప్రాంతం వెంబడి వరద తీవ్రత నుండి రక్షణగా కరకట్టలు నిర్మించాలని విజ్ఞప్తి చేశామని తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు భూపల్లి నరసింహారావు, కె.వి రమణ , గూడూరి వెంకన్న, ఇరుగు ఈశ్వరరావు , హరి ప్రసాద్ , లక్కోజు విష్ణు తదితరులు ఉన్నారు.

## గావ్ చలో - బస్తీ ఛలో కార్యక్రమం ఒక సామాజిక ఉద్యమం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో "గావ్ చలో - బస్తీ చలో" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న గోదావరి మాత విగ్రహానికి రంగులు వేసి, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ ... ప్రతీ వార్డులో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పరిష్కార మార్గాలను సూచించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, భద్రాచలం వంటి పవిత్ర స్థలాల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించబడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు,మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు ములిశెట్టి రాంమోహన్ రావు, నాయకులు టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను సేవలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారిని శుక్రవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి దర్శించుకున్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆదేశాలు మేరకు భద్రాచలం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, ప్రధాన కార్యదర్శి మాచినేని భాను, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ బేతంపూడి భరత్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు సిద్ధి ప్రవీణ్, యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బైక్ ర్యాలీగా వెళ్ళి భద్రాద్రి దేవస్థానం వద్దకు చేరుకుని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం యుబి రోడ్ లోని ఆర్కే షాపింగ్ మాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో జ్యోతిరావు ఫూలే కు ఎంపీ రవిచంద్ర నివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆయనకు నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి భద్రాచలం లోని రెడ్డి సత్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఫూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని శ్లాఘించారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని ఆ రోజుల్లోనే భావించిన గొప్ప నాయకుడు ఫూలే అన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే చూపిన మార్గంలో నడుస్తూ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆయా వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో బడుగు, బలహీన వర్గాల వారందరము భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కారేపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



సింగరేణి మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు రెండు లక్షల 40 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ,ఎంపీ కార్యాలయ ఇన్చార్జి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ,బానోత్ రామమూర్తి,మల్లెల నాగేశ్వరరావు,డేగల ఉపేందర్, తోగరు శ్రీను, శ్రీకాంత్,మద్దెబోయిన మల్లేష్ ,ఎల్లంకి పిచ్చయ్య, సూరపు రెడ్డి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలలో అనేక పోషక విలువలు

కారేపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



చిరుధాన్యాలలోనే అనేక పోషక విలువలు ఉన్నాయని తల్లి బిడ్డల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి సెక్టార్ లో గల గొల్లగూడెం అంగన్వాడీ ఒకటి రెండు కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు వల్ల ఉపయోగాలు చిరుధాన్యాలు తో వంటలు తయారుచేసి ప్రదర్శన పెట్టితల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలు సంపూర్ణ ఆరోగ్యానికి ఉపయోగపడుతుందన్నారు .వెయ్యి రోజుల ప్రాముఖ్యత పరిసరాల పరిశుభ్రత హ్యాండ్ వాష్ గురించి స్కూల్ పిల్లలకు తల్లులకు ప్రాక్టికల్ గా చూపించారు. అనంతరంప్రతిజ్ఞ పోషణ పక్షం ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమానికి ఏఎన్ఎం పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడీ టీచర్లు అరుణ ఖిరాంబాయి ఖినాగలక్ష్మి ఖిశ్వేత తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోండి

### - ఐసిడిఎస్ సూపర్ వైజర్ లలితమ్మ

కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం, మిల్లెట్స్ పై వి ద్యార్థులకు అవగాహన కల్పిం చారు. పోషక విలువలతో కూ డిన ఆహార పదార్థాలపై ప్రత్యేక ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు లింగా నాయక్, ఉపాధ్యాయు లు సత్యం, వీరన్న,నాగేశ్వరా వు, సూపర్వైజర్ వి. లలితమ్మ, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, భాగ్యమ్మ, కమల, జ్యోతి, ఝాన్సీ , ఉషా, లక్ష్మి, ఆశ కార్యకర్త బాణోత్